RNI NO. TELTEL/2021/81092
Published from Jagtial
Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8
సంచిక (Issue) : 141 వెల - రూ 5 : 00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

బుధవారం 14 సెప్టెంబర్, 2022



బిజెపి ఎమ్మెల్యే ఈటెల సస్పెన్షన్ 5లో



రాష్ట్రంలో పటిష్టంగా వైద్య సేవలు 5లో

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## ఉపాధ్యాయుల సంఘాలు
# ‘ఛలో అసెంబ్లీ’..!

- అసెంబ్లీ ముట్టడికి ఉద్యోగ సంఘాల యత్నం
- అసెంబ్లీవైపు దూసుకు వచ్చిన విఆర్ఎలు, టీచర్లు
- పలు సంఘాలు వేర్వేరుగా దూసుకు వచ్చేయత్నాలు
- ఎక్కడికక్కడే కట్టడి చేసి అడ్డుకున్న పోలీసులు
- పలువురిని అరెస్టు చేసిన పోలీసులు




**హైదరాబాద్,సెప్టెంబర్13:** తెలంగాణ అసెంబ్లీ వద్ద ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివిధ సంఘాలు అకస్మాత్తుగా అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నించడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. అసెంబ్లీవైపు దూసుకొచ్చిన సంఘాల నేతలను పోలీసులు ఎక్కడిక్కడే అడ్డుకున్నారు. ఈ క్రమంలో తోపులాట జరిగి.. ఉద్రిక్తతకు దారితీసింది. అలాగే తెలుగు తల్లి ఫ్లై ఓవర్ వద్ద దూసుకుని వచ్చిన విఆర్ఎలను కట్టడిచేసే క్రమంలో లాఠీఛార్జ్ ఛేశారు. మరోవైపు టీచర్లు కూడా అసెంబ్లీ వైపు దూసుకుని వచ్చారు. 317 జివో రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇలా తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి పలు సంఘాలు యత్నించాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఆందోళనకారులను పోలీసులు చెదరగొట్టారు. కాంగ్రెస్ మత్స్యకార విభాగం, వీఆర్ఏ, టీచర్ల సంఘాల ప్రతినిధులు, రెడ్డి సంఘం నేతలు విడతల వారీగా అసెంబ్లీ ముట్టడికి వచ్చారు. ఇందిరాపార్కు నుంచి వందలాది వీఆర్ఏలు ర్యాలీగా అసెంబ్లీ వైపు బయల్దేరగా.. ట్యాంక్‌బండ్, రవీంద్రభారతి పరిసరాల్లో పోలీసులు వాళ్లను అడ్డుకున్నారు. ఒక్కసారిగా సంఘాల నేతలు అసెంబ్లీ వైపునకు రావడంతో అక్కడ ఉద్రిక్తత చోటుచేసుకుంది. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్న క్రమంలో తోపులాట జరిగింది. అనంతరం ఆందోళనకారులను - మిగతా 2లో



## ఈటెల సస్పెన్షన్
# దారుణం

- మరమనిషి అంటే సస్పెండ్ చేస్తారా
- ప్రధానిని ఫాసిస్ట్ ప్రధాని అంటే తప్పులేదా
- ఈటెల సస్పెన్షన్‌పై న్యాయపోరాటం చేస్తాం: బండి


**హైదరాబాద్,సెప్టెంబర్13:** తెలంగాణ అసెంబ్లీ నుంచి బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను సస్పెండ్ చేయటాన్ని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మరమనిషి అంటేనే సస్పెండ్ చేస్తారా? అంటూ ప్రశ్నించారు. ఈటల రాజేందర్ అన్నదాంట్లో తప్పేముందని అడిగారు. కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడానికే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించ ట్లేదా అని నిలదీశారు. ఈటల సస్పెన్షన్‌పై న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. నిండు సభలో ప్రధాని ని ఫాసిస్ట్ అంటారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు అసెంబ్లీ నడిపే అర్హత సీఎం కేసీఆర్‌కు లేదన్నారు. సీఎంను సభ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్‌ను సస్పెండ్ చేస్తారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఈటల రాజేందర్ ను సభ నుంచి సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని - మిగతా 2లో



## సికింద్రాబాద్ అగ్నిప్రమాద ఘటనపై
# మోడీ దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు 2 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

**న్యూఢిల్లీ,సెప్టెంబర్13:** సికింద్రాబాద్‌లో సోమవారం రాత్రి జరిగిన భారీ అగ్ని ప్రమాదం నగరంలో విషాదాన్ని నింపింది. అగ్నిప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. చనిపోయిన వ్యక్తుల - మిగతా 2లో




## విభజన సమస్యలపై 27న
# హోంశాఖ సమావేశం

- ఉభయ తెలుగు రాష్ట్రాలకు కేంద్రం లేఖ
- షెడ్యూల్9,10లోని అంశాలపై చర్చకు అవకాశం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్13:** రాష్ట్ర విభజన అంశాలపై ఈనెల 27న కేంద్ర హోంశాఖ సమావేశం కానుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ విభజనపై కేంద్ర హోంశాఖ సమావేశం నిర్వహించనున్నది. సమావేశానికి హాజరుకావాలని తెలుగు రాష్ట్రాల సీఎస్‌లతో పాటు రైల్వే బోర్డు చైర్మన్ సహా వివిధశాఖల అధికారులకు ఆహ్వానం పంపింది. ఈ సందర్భంగా రెండు రాష్ట్రాల మధ్య విభజన సమస్యల పరిష్కారంపై చర్చించనున్నది. సమావేశానికి సంబంధించి ఎజెండాలో 14 అంశాలను - మిగతా 2లో

## మున్సిపల్ చట్ట సవరణకు
# అసెంబ్లీ ఆమోదం

- జిహెచ్ఎంసిలో కో ఆప్షన్ సభ్యుల సంఖ్య 15కు పెంపు
- మున్సిపాలిటీల్లో అవిశ్వాసానికి ఇక నాలుగేళ్ల గడువు
- క్యాతన్‌పలి మున్సిపాలిటీ ఇక రామకృష్ణాపురంగా మార్పు
- ములుగు జిల్లా కేంద్రం మున్సిపాలిటీగా ఆమోదం
- అసెంబ్లీలో సవరణ బిల్లుపై మంత్రి కెటిఆర్ వివరణ




**హైదరాబాద్,సెప్టెంబర్13** జీహెచ్ఎంసీ, పురపాలక సంఘాల చట్ట సవరణ బిల్లుకు - మిగతా 2లో




## 18 వరకు ఆందోళనలు
# విరమించండి

- విఆర్ఎలకు మంత్రికెటిఆర్ సూచన
- 20న సిఎస్‌తో చర్చలకు ఆహ్వానిస్తామని హామీ
- మంత్రి హామీతో సంతృప్తి చెందిన విఆర్ఎలు

- విఆర్ఎలకు మంత్రికెటిఆర్ సూచన
- 20న సిఎస్‌తో చర్చలకు ఆహ్వానిస్తామని హామీ
- మంత్రి హామీతో సంతృప్తి చెందిన విఆర్ఎలు

**హైదరాబాద్,సెప్టెంబర్13:** అసెంబ్లీలో విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లతో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల - మిగతా 2లో



## పార్లమెంట్ కొత్త భవనానికి
# అంబేడ్కర్ పేరు


- తెలంగాణ శాసనభ ఏకగ్రీవ తీర్మానం
- అధికాపక్షం తీర్మానానికి కాంగ్రెస్, ఎంఐఎం మద్దతు 2లో

## వ్యాట్‌ను కాదనడంతో
# ఆదాయం కోల్పోయాం

- జిఎస్టీతో కేంద్రానికే ఎక్కువ మొత్తంలో చెల్లిస్తున్నాం
- తెలంగాణకు కేంద్రం ఒరగబెట్టిందేమీ లేదు
- దేశానికి ఒక్క మంచి పనీ చేయని కేంద్ర ప్రభుత్వం
- అసెంబ్లీలో చర్చ సందర్భంగా తూర్పారబట్టిన హరీష్ రావు



**హైదరాబాద్,సెప్టెంబర్13:** దేశం కోసం వ్యాట్‌ను కాదని, జిఎస్టీని ఆమోదించడం వల్ల తెలగాణ పెద్దమొత్తంలో ఆదాయం కోల్పోయిందని ఆర్థికమంత్రి హరీష్ రావు అన్నారు. వ్యాట్ ఉండివుంటే మరింత ఆదాయం రాష్ట్రానికి సమకూరేదని, - మిగతా 2లో



## యూఎస్ కాన్సులేట్
# జనరల్‌గా జెన్నిఫర్

- హైదరాబాద్‌లో బాధ్యతలు స్వీకరణ

**హైదరాబాద్,సెప్టెంబర్13:** నగరంలోని అమెరికా కౌన్సులేట్ జనరల్ ఆఫీసుకు కొత్త కౌన్సుల్ జనరల్‌గా జెన్నిఫర్ లార్సన్ నియమితులయ్యారు. గతంలో ఆమె ముంబైలోని యూఎస్ కౌన్సులేట్ - మిగతా 2లో




## సికింద్రాబాద్ ప్రమాదంపై
# రేవంత్ దిగ్భ్రాంతి

- ప్రమాద ఘటనకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శ

**హైదరాబాద్,సెప్టెంబర్13 :**సికింద్రాబాద్‌లో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో మరణించిన వారికి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఎనిమిదిమంది దుర్మరణం పాలయ్యారన్నారు. గతంలో హైదరాబాద్‌లో అనేక అగ్ని ప్రమాదలు జరిగి ప్రజల ప్రాణాలు బలి అవుతున్న ప్రభుత్వం సరైన చర్యలు - మిగతా 2లో

## ప్రజానాడి




## ప్రధాని మోడీపై
# కెసిఆర్ దుష్ప్రచారం

- తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు
- నారాయణరావు పవార్ కుటుంబానికి పరామర్శ
- ఈటెలను మాట్లాడకుండా..అసెంబ్లీకి రాకుండా కుట్రలు
- కెసిఆర్‌ను మించిన ఫాసిస్ట్ మరొకరు లేరు
- మీడియా సమావేశంలో మండిపడ్డ కిషన్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబర్13:** సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో గుర్తింపు దక్కని ఉద్యమకారులను కేంద్ర ప్రభుత్వం గుర్తించి వారిని స్మరించుకోనున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా న్యూ నల్లకుంటలోని నారాయణరావు పవార్ ఇంటికి చేరుకొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏడాది పాటు వారిని స్మరించుకుంటూ వారి జయంతి, వర్ధంతులను ఘనంగా నిర్వహిస్తామన్నారు. 1948లో అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ నగరంలో జాతీయ జెండాను ఎగురవేసి నిజాం



పాలనకు చరమగీతం పాడరాని... సెప్టెంబర్17న నగరంలో ప్రస్తుత హోం మంత్రి అమిత్ షా జాతీయ జెండా ఎగురవేస్తారని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ బిజెపి కార్యాలయంలో - మిగతా 2లో



## రాష్ట్రాల సమగ్ర అభివృద్దే
# కేంద్రం విధానం

- హరీష్ రావు విమర్శలను తిప్పికొట్టిన రఘునందన్

**హైదరాబాద్,సెప్టెంబర్13:** అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతనే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని - మిగతా 2లో

## ఈటెల సస్పెన్షన్ దారుణం

(మొదటి పేజీ తరువాయి)

వాళ్లనే మర మనిషి అంటారన్నారు. హామీలను అమలు చేయలేని వాళ్లను మర మనిషి అనడం తప్పా అని ప్రశ్నించారు. అసెంబ్లీ బయట మరమనిషి అన్నందుకే అంత కోపం వస్తే అసెంబ్లీలో దేశ ప్రధానిని ఫాసిస్టు ప్రధాని అంటే మాకు కోపం రాదా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలను చర్చించాల్సిన చోట రాజకీయాలను చర్చిస్తున్న కేసీఆర్‌ను ఏమనాలన్నారు. ఫాసిస్టు ప్రధాని అన్న కేసీఆర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కు అసెంబ్లీని నడిపే అర్హత లేదని.. ప్రజలే బుద్ధి చెబుతారని ఫైర్ అయ్యారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించినందుకే తమ ఎమ్మెల్యేని ఇప్పటికే ఒకరిని జైలుకు పంపించారని.. ఇప్పుడు మరో ఎమ్మెల్యేని సభ నుంచి సస్పెండ్ చేశారన్నారు. కేసీఆర్, కేటీఆర్, కవిత ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదన్నారు. ఆర్టీసీ ఆస్తులను 99 ఏళ్ల పాటు లీజుకిచ్చి లబ్ధి పొందే కుట్రకు తెర లేపారన్నారు. ఆర్టీసీని నిర్వీర్యం చేయడానికి కేసీఆర్ కంకణం కట్టుకున్నారని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులకు బెనిఫిట్స్ ఇవ్వడం లేదన్నారు.

### సికింద్రాబాద్ అగ్నిప్రమాద ఘటనపై
## మోడీ దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

కుటుంబాలకు రెండు లక్షలు, గాయపడ్డవారికి రూ.50 వేలు సాయం ప్రకటించారు. ఇదిలావుంటే రూబీ లాడ్జ్ అగ్ని ప్రమాద ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. లాడ్జ్ ఓనర్ రంజిత్‌సింగ్ బగ్గాను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. బిల్డింగ్ అనుమతులు, బైక్స్ షోరూం, లాడ్జ్ నిర్వాహణ అనుమతులపై ఆరా తీసుకున్నారు. ఫైర్‌సేఫ్టీ నిబంధనలను పరిశీలిస్తున్నారు అగ్నిమాపక సిబ్బంది. బైక్ బ్యాటరీ పేలుడు, షార్ట్ సర్క్యూట్ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు ఎనిమిది మంది మృతి చెందారు. మరో ఇద్దరి ఆరోగ్య పరిస్థితి సీరియస్‌గా ఉన్నట్లుగా తెలుస్తోంది. అపోలో, యశోద, గాంధీలో వారికి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమయంలో రూబీ లాడ్జ్‌లో మొత్తం 25 మంది వరకు ఉన్నట్లుగా తెలుస్తోంది.

### 18 వరకు ఆందోళనలు
## విరమించండి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తున్నదని కేటీఆర్ వీఆర్ఏ నేతలతో తెలిపారు. వీఆర్ఏల డిమాండ్ల పైన ప్రభుత్వం చర్చించేందుకు సిద్ధంగా ఉన్నదన్నారు. ప్రస్తుతం తెలంగాణలో జాతీయ సమైక్యత వజ్రోత్సవ సంబరాలు జరుగుతున్న నేపథ్యంలో వీఆర్ఏలు తమ ఆందోళనలను విరమించి, విధుల్లో చేరాలన్నారు. 17న జాతీయ సమైక్యత వజ్రోతవ సంబరాలు ముగిసిన అనంతరం 18 తర్వాత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీఆర్ఏ ప్రతినిధులతో చర్చలు నిర్వహిస్తారని కేటీఆర్ తెలిపారు. ప్రభుత్వం తరఫున మంత్రి కేటీఆర్ తమను పిలిచి తమ వాదనలు వినడం పట్ల వీఆర్ఏల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న వారిని అసెంబ్లీలో మంత్రి కేటీఆర్ చర్చలకు పిలిచారు. వీఆర్ఏల చర్చలు ముగిశాయి. కేటీఆర్ తో పాటు సీఎస్ తో చర్చించామని వీఆర్ఏలు తెలిపారు. 23 వేల మంది వీఆర్ఏల సమస్యలను పరిష్కరిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. పే స్కేల్... అర్హులకు ప్రమోషన్లు... 55 సంవత్సరాలు దాటిన వారి వారసులకు ఉద్యోగాలపై మంత్రితో చర్చించినట్లు తెలిపారు వీఆర్ఏలు. సమ్మె విరమించమని కేటీఆర్ తెలిపారన్న వీఆర్ఏలు...అయితే సమ్మె విరమించేది లేదని, ప్రస్తుతం కొనసాగుతున్న దీక్షలు యధావిధిగా శాంతియుతంగగా సాగుతాయన్నారు. సీఎం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని.. ఈ నెల 18 తేది వరకు సమయం ఇవ్వాలని కేటీఆర్ కోరినట్లు వీఆర్ఏలు తెలిపారు. సమైక్య వేడుకలు ముగిసిన తర్వాత తమ సమస్యలు పరిష్కరిస్తామని కేటీఆర్ చెప్పారన్నారు. దీంతో తమకు నమ్మకం ఏర్పడిందన్నారు. తమ ఆందోళనల వెనక ఎవరూ లేరని, సిఎం కెసిఆర్ అసెంబ్లీ వేదికగా ఇచ్చిన హామీలను అమలు చేస్తారన్న భరోసాతో ఉన్నామన్నారు. అంతకు ముందు వీఆర్ఏల ఛలో అసెంబ్లీ తీవ్ర ఉద్రిక్తంగా మారింది. నిరసన తెలియజేసేందుకు పెద్ద సంఖ్యలో వీఆర్ఏలు హైదరాబాద్ కు తరలి వచ్చారు . సమస్యల పరిష్కారానికి చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టారు. ఇందిపార్క్ నుంచి అసెంబ్లీ వరకు వందలాది మంది వీఆర్ఏలు ర్యాలీగా బయలు దేరారు. అసెంబ్లీ వైపు దూసుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. తెలుగు తల్లి ఫ్లై ఓవర్ దగ్గర వీఆర్ఏలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తెలుగు తల్లి ఫ్లై ఓవర్ దగ్గర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ధర్నాలో వందలాది మంది వీఆర్ఏలు పాల్గొన్నారు. పోలీసులకు, వీఆర్ఏలకు మధ్య తోపులాట జరిగింది. వెంటనే కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం వారిని చర్చలకు పిలిచిన మంత్రి కెటిఆర్ వారిని శాంతింప చేశారు. అయితే తమ హక్కుల కోసం 50 రోజులుగా శాంతియుతంగా నిరసన చేస్తున్నామని వీఆర్ఏ ప్రతినిధులు తెలిపారు. మంత్రి కేటీఆర్‌తో చర్చలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని....తమ సమస్యలన్నీ మంత్రికి వివరించామన్నారు. గతంలో సీఎం కేసీఆర్ వీఆర్ఏలకు అనేక హామీలిచ్చినా..ఇప్పటి వరకు నెరవేర్చలేదని కేటీఆర్‌కు తెలియజేశారు. వీఆర్ఏ లకు ప్రమోషన్లు, పే స్కేల్ ఇస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని వీఆర్ఏ ప్రతినిధులు చెప్పారు. ఈ నెల 20 వతేదీన జాయింట్ మీటింగ్ ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి, మంత్రి కేటీఆర్ తమ సమస్యలు పరిష్కారిస్తారన్న నమ్మకం ఉందన్నారు. గ్రామాల్లో పని భారమంతా వీఆర్ఏ లపైనే పడిందన్నారు. వీఆర్వో వ్యవస్థ రద్దు అయ్యాక జాబ్ చార్ట్ లో లేని విధులను కూడా తమతో చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## బస్సులు అందుబాటులో లేవు
### కిషన్ రెడ్డి లేఖకు ఆర్టీసీ సమాధానం

**హైదరాబాద్,సెప్టెంబర్13:** సెప్టెంబర్ 17న కేందప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమానికి బస్సులు కావాలని టీఎస్ఆర్టీసీకి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. దీనిపై స్పందించిన ఆర్టీసీ.. బస్సులు లేవని రాష్ట్ర ప్రభుత్వం బుక్ చేసుకుందని తెలిపింది. అధికారికంగా బస్సులు లేవని లెటర్ ఇవ్వాలని కిషన్ రెడ్డి అడగ్గా.. చూస్తామని చెప్పి సమాధానం దాటవేసింది. సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని కేంద్రం నిర్ణయించింది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హాజరుకానున్నారు. కేంద్రబలగాలతో పరేడ్ నిర్వహించనుండగా.. అమిత్ షా గౌరవ వందనం స్వీకరించనున్నారు. ఈ లిబరేషన్ డేను సెప్టెంబర్ 17, 2022 నుంచి సెప్టెంబర్ 17, 2023 అంటే ఏడాది పాటు నిర్వహించాలని నిర్ణయించిందని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర, కర్ణాటక సీఎంలు సైతం పాల్గొననున్నారు.

# ఉపాధ్యాయుల సంఘాల 'ఛలో అసెంబ్లీ'..!

(మొదటి పేజీ తరువాయి)

పోలీసులు చెదరగొట్టారు. పే స్కేల్ పెంచుతామంటూ గతంలో ఇచ్చిన హామీని సీఎం కేసీఆర్ నెరవేర్చాలని వీఆర్ఏలు డిమాండ్ చేశారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే పే స్కేల్‌పై నిర్ణయం తీసుకోవాలని కోరారు. మరోవైపు మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ కాంగ్రెస్ ఫిషరీస్ విభాగం ఛైర్మన్ మెట్టు సాయికుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడికి యత్నించారు. తెలంగాణ మత్స్యకారులకు కేసీఆర్ అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో చేపల టెండర్లను ఏపీ కాంట్రాక్టర్లకు కట్టబెడుతున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ మత్స్యకారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

డిమాండ్ల సాధన కోసం విఆర్ఎలు అసెంబ్లీ ముట్టడికి దూసుకురావడంతో హైదరాబాద్‌లో ఉద్రిక్తత ఏర్పడింది. ఇందిరాపార్క్ వద్ద నుంచి వీరంతా అసెంబ్లీకి దూసుకుని రావడంతో ట్యాంక్ బండ్ దగ్గర ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. తమ సమస్యలను పరిష్కరించాలంటూ అసెంబ్లీ ముట్టడికి వచ్చిన వందలాది మంది విఆర్ఎలను పోలీసులు ఎక్కడిక్కడ అరెస్టు చేశారు. ఈ క్రమంలో ట్యాంక్ బండ్ వద్ద రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపిన వీఆర్ఏలను పోలీసులను అడ్డుకున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తంగా మారింది. అరెస్టు చేసిన వీఆర్ఏలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇందిరాపార్క్, తెలుగు తల్లి ఫ్లై ఓవర్ దగ్గర 200 మంది వీఆర్ఏలను ఇప్పటికే అరెస్టు చేయగా... అసెంబ్లీ పరిసర ప్రాంతంలో ఉన్న రోడ్లు మొత్తాన్ని పోలీసులు బ్లాక్ చేశారు. అందులో భాగంగా నాంపల్లి నుండి అసెంబ్లీ వైపు వస్తున్న వాహనాలను దారి మళ్లిస్తున్నారు. సీఎం రూట్ అంతా పోలీసులు క్లియర్ చేశారు. ప్రగతిభవన్ నుంచి అసెంబ్లీ వెళ్లే రూట్ లో ఉన్న హోటళ్లు, షాప్స్ ని పోలీసులు అప్పటికే మూసివేయించారు. ఏడు సంఘాలు ఛలో అసెంబ్లీ పిలుపునిచ్చిన నేపథ్యంలో భారీ భద్రతను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బీసీ పొలిటికల్ జేఏసీ ఛైర్మన్ మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. 55 సంవత్సరాలు దాటిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని... వీఆర్ఏల కుటుంబలకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గత 41 రోజులుగా వీఆర్ఏ లు నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటివరకు 32 మంది వీఆర్ఏలు చనిపోయారని, అయిన ప్రభుత్వం స్పందించల్లేదన్నారు. వీఆర్ఏల సమస్యలు పరిష్కరించకపోతే ప్రగతి భవన్ ను దిగ్భంధం చేస్తామని ఆయన హెచ్చరించారు.

### సికింద్రాబాద్ ప్రమాదంపై
## రేవంత్ దిగ్భ్రాంతి

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యమే ఇంతటి విపత్తులకు కారణమన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ లాంటి మహా నగరంలో ప్రభుత్వం నియమ నిబంధనలు కఠినంగా అమలు చేయకపోవడం వల్లనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. గతంలో ఇదే సికింద్రాబాద్‌లో ఐనుము తుక్కు గోడౌన్‌లో కూడా ఇలాంటి ప్రమాదం జరిగి ప్రజల ప్రాణాలు పోయాయన్నారు. ప్రభుత్వం వెంటనే ఒక ఉన్నత స్థాయి కమిటీ వేసి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పకడ్బందీ ప్రణాళికలు అమలు చేయాలని కోరారు. ఈ ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

### రాష్ట్రాల సమగ్ర అభివృద్ధే
## కేంద్రం విధానం

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోడీ కోరుకున్నారని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు తెలిపారు. దే విషయాన్నినీతి ఆయోగ్ సమావేశంలో స్పష్టం చేశారని అన్నారు. అసెంబ్లీలో చర్చ సందర్భంగా హరీష్ రావు విమర్శలను ఆయన తిప్పి కొట్టారు. దేశంలో బీజేపీ విష ప్రచారం చేస్తుందని కొందరు ఆరోపిస్తున్నారని.. కానీ కేంద్ర ప్రభుత్వ నినాదమే సబ్ కా వికాస్, సబ్ కా సాత్, సబ్ కా విశ్వాస్ అని అన్నారు. మీరు చెప్పిన మత ఘర్షణలు భైంసాలో ఎందుకు జరిగాయో ఒక్కసారి అలోచించు కోవాలన్నారు. తాము సర్వమత సౌభ్రాతృత్వం కోసం పని చేస్తున్నామన్నారు. నరేంద్ర మోడీ ప్రధాని అయినప్పటినుండి ఇప్పటి వరకూ దేశంలో ఎక్కడా కూడా మత ఘర్షణలు జరగలేదని ఆయన స్పష్టం చేశారు. భారత దేశం ప్రధాన మంత్రి మోడీ నేతృత్వంలో ఎంతో అభివృద్ధిని సాధించిందని రఘునందన్ వ్యాఖ్యానించారు. కానీ తెలంగాణ రాష్ట్రం మాత్రం అప్పుల వైపు వెళ్తుతోందన్నారు. మోడీ పాలనలో ప్రపంచ ఆర్థిక దేశాల్లో మన దేశం 5వ ఆర్థిక దేశంగా ఎదిగిందని తెలిపారు. రాష్ట్రానికి కేంద్ర పథకాల ద్వారా ఎన్నో నిధులు వస్తున్నాయన్నారు. నీతి ఆయోగ్ ద్వారా రాష్ట్రానికి 450 కోట్లు కేంద్రం విడుదల చేసిందని అన్నారు. అయితే రఘునందన్ క్లారిఫికేషన్లకు బదులు..స్పీచ్ ఇస్తున్నారని అంటూ స్పీకర్ మైక్ కట్ చేశారు.

### విభజన సమస్యలపై
## 27న హోంశాఖ సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

చేర్చారు. షెడ్యూల్ 9లోని ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లు, సంస్థల విభజన, ఫైనాన్స్ కార్పొరేషన్లు, షెడ్యూల్ 9లో ప్రస్తావించిన సంస్థల పంపిణీపై చర్చ జరుగనున్నది. సింగరేణి, ఏపీ హెవీ మెషనరి ఇంజినీరింగ్ నగదు, బ్యాంకు నిల్వలు, విదేశీ సాయంతో చేపట్టిన ప్రాజెక్టులపై తీసుకున్న అప్పుల విభజన, రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థల నుంచి ఏపీకి ఇవ్వాలని నిధులు, సింగరేణి కాలరీస్, ప్రోత్సాహకాలు, రెవెన్యూ లోటు భర్తీ తదితర అంశాలపై భేటీలో చర్చించనున్నారు. ఇకపోతే ఎపికి సంబంధించి ఒక్క రాజధానికే నిధులిస్తామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. విభజన చట్టం ప్రకారం రాజధానికి కేంద్రం సహకారంపై సమావేశంలో చర్చించనున్నారు. కొత్త రాజధానికి నిధులు అని మాత్రమే కేంద్ర హోంశాఖ అజెండాలో తెలిపింది. మూడు రాజధానులపై అజెండాలో ప్రస్తావనే లేదు. పదే పదే మూడు రాజధానులని చెబుతున్న జగన్మోహన్ రెడ్డికి కేంద్రం షాకిచ్చిందనే చెప్పవచ్చు. గతంలో ఏపీ హైకోర్టు.. రాజధానిగా అమరావతే ఉంటుందని తీర్పు ఇచ్చినప్పటికీ.. ఈ నెలలో ప్రారంభం కాబోతున్న అసెంబ్లీ సమావేశాల్లో మూడు రాజధానులకు సంబంధించి బిల్లు పెడతామని చెబుతన్న సీఎం జగన్‌కు కేంద్రం షాకిచ్చింది. కాగా 27న జరగనున్న సమావేశంలో విభజన అంశాలకు సంబంధించి అన్ని అంశాలపై చర్చించనున్నారు. విభజన చట్టం ప్రకారం రాజధానికి కేంద్ర సహకారంపై ఈ భేటీలో చర్చించబోతున్నామంటూ కేంద్ర హోంశాఖ ఏపీ, తెలంగాణకు పంపించిన అజెండాలో పేర్కొంది.

రాజధాని నగరం నుంచి ర్యాపిడ్ రైల్ అనుసంధానం అంశాన్ని కూడా హోంశాఖ పొందుపరిచింది. ఇరు రాష్ట్రాల మధ్య పరిష్కారం, విభజన కావాల్సిన అంశాల్లో... షెడ్యూల్ 9లో ఉన్న ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్లు, షెడ్యూల్ 10లో ఉన్న రాష్ట్ర సంస్థల విభజన, విభజన చట్టంలో పేర్కొనని సంస్థల పంపిణీ, ఏపీ÷నాన్స్ కార్పొరేషన్, సింగరేణి కాలరీస్, ఏపీ హెవీ మెషినరీ ఇంజనీరింగ్, నగదు, బ్యాంకు బ్యాలెన్సులు. విదేశీ సాయంతో చేపట్టిన ప్రాజక్టులపై తీసుకున్న అప్పుల విభజన. తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల నుంచి ఏపీ విద్యుత్ పంపిణీ సంస్థలకు ఇవ్వాల్సిన నిధులు తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నట్లు కేంద్ర హోంశాఖ పేర్కొంది. ఏపీ, తెలంగాణ ప్రధాన కార్యదర్శులు, కేంద్ర ఆర్థిక శాఖలోని రెవెన్యూ, ఎక్స్‌పెండీచర్, ఆర్థిక సర్వీసులు, ఎకనమిక్ అ÷ర్స్ కార్యదర్శులు, ఆహార, విద్య, వ్యవసాయ కార్యదర్శులు, పెట్రోలియం, సహజ వాయువులు కార్యదర్శి, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి, రైల్వే బోర్డు ఛైర్మన్‌లు ఈ సమావేశానికి హాజరు కావాలని కేంద్ర హోం శాఖ డైరక్టర్ పార్థసారధి ఈ మేరకు సర్క్యూలర్ విడుదల చేశారు.

### వ్యాట్‌ను కాదనడంతో
## ఆదాయం కోల్పోయాం

(మొదటి పేజీ తరువాయి)

మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు జరిగేవని అన్నారు. అయితే దేశ సంక్షేమాన్ని కాక్షించి కేంద్రం తీసుకుని వచ్చిన జిఎస్టీని ఒప్పుకుని, పెద్ద మొత్తంలో ఆదాయం కోల్పోయామని అసెంబ్లీలో ప్రకటించారు. కేంద్రం రాష్ట్రానికి నిధులు ఇవ్వడం లేదని.. తెలంగాణ ప్రజలే కేంద్రానికి నిధులు ఇస్తున్నారని మంత్రి హరీష్ రావు అన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి లక్షా 96 వేల కోట్ల నిధులు వస్తే..రాష్ట్రం పన్నుల రూపంలో కేంద్రానికి 3 లక్షల కోట్లకుపైగా కట్టిందన్నారు. అసెంబ్లీలో మంత్రి మాట్లాడుతూ.. కేంద్రం నుంచి రాష్ట్రానికి లక్షా 5 వేల కోట్ల బకాయిలు రావాల్సివుందని చెప్పారు. ఆర్బీఐ లెక్కల ప్రకారం అప్పుల్లో పంజాబ్ రాష్ట్రం మొదటిస్థానంలో ఉందన్నారు. కేంద్రం అప్పు కోటీ 52లక్షల 17వేల కోట్లుగా ఉందని..అంటే ప్రతి పౌరుడిపై లక్షా 25వేల అప్పు ఉన్నట్లు హరీష్ రావు చెప్పారు. తెలంగాణ అప్పు 3లక్షల 29వేల కోట్లు అన్న మంత్రి..రాష్ట్రంలో ప్రతి పౌరుడిపై 94వేల రూపాయల అప్పు ఉందని చెప్పారు. రాష్ట్రం ఆదాయం రెట్టింపు అయ్యిందని చెప్పారు. ఈ సందర్భంగా కేంద్రం తీరును ఆయన దుయ్యబట్టారు. బలహీన రాష్ట్రాలు, బలమైన కేంద్రం ఉండాలని కోరుకుంటోందని మండిపడ్డారు. దేశంలో ఒక్క మంచి పనయినా చేసిందా అని కూడా ప్రశ్నించారు. ఏడాదిపాటు రైతులను రోడ్లపాలుచేసిందన్నారు. కాళేశ్వరానికి ఇంకా లక్ష కోట్లు అవసరమయ్యేదన్న మంత్రి..ఈ ప్రాజెక్ట్ దర్వినియోగం కాలేదని సద్వినియోగం అయ్యిందని చెప్పారు. కాళేశ్వరం సకాలంలో నిర్మించడం వల్ల నిర్మాణ వ్యయాన్ని ఆదా చేశామని అన్నారు. అయితే కాంగ్రెస హయాంలో ప్రాణహిత చేవెళ్లను దఫదఫాలుగా పెంచి తడిసి మోపెడు చేశారని అన్నారు. ప్రాజెక్టు పట్టాలకు ఎక్కకుండానే భారీగాఅంచనాలు పెంచారని అన్నారు. కేంద్రం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం 8ఏళ్ల పాలన సఫలం, సంక్షేమం, సామరస్యంగా ఉందని..కేంద్రానికి విఫలం, విషం, విద్వేషంగా ఉందని విమర్శించారు. దేశ ఆర్థిక స్థితి క్షీణిస్తోందని.. దేశం వృద్ధిరేటు 3శాతం తగ్గిందన్నారు. గతంతో పోలిస్తే డాలర్ విలువ 30 రూపాయలు పెరగిందని.. ధరల పెరుగుదలతో సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మండిపడ్డారు. అసలు జీడీపీ పెరుగుతలేదు కానీ.. గ్యాస్ డీజిల్ పెట్రోల్ రేట్లు మాత్రం భారీగా పెరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. చర్చలో మల్లు భట్టి విక్రమార్క, రఘునందన్ రావులు పాల్గొన్నారు.

### యూఎస్ కాన్సులేట్
## జనరల్‌గా జెన్నిఫర్

(మొదటి పేజీ తరువాయి)

జనరల్‌లో డిప్యూటీ ప్రిన్సిపల్ ఆఫీసర్‌గా చేశారు. ఇండియాకు తాత్కాలిక డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీగా కూడా చేశారు. సోమవారం నుంచి హైదరాబాద్‌లోని యూఎస్ కౌన్సులేట్ జనరల్‌లో ఆమె బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌కు రావడం అత్యంత సంతోషకరంగా ఉన్నట్లు జెన్నిఫర్ తెలిపారు. అమెరికా, ఇండియా మధ్య బంధాన్ని పెంచే దిశగా తాను ముంబై, వాషింగ్టన్ నుంచి పనిచేసినట్లు ఆమె చెప్పారు. తెలంగాణ, ఏపీ, ఒడిశాలో తమ భాగస్వామ్యాన్ని విస్తరించే దిశగా కృషి చేయనున్నట్లు ఆమె తెలిపారు. సంయుక్త సైనిక విన్యాసాలు, వ్యాపారాలు, సంస్కృతిక సంబంధాలు, ఉన్నత విద్య లాంటి అంశాల్లో అమెరికా, హైదరాబాద్ మధ్య బంధం బలోపేతం అవుతున్నట్లు కౌన్సుల్ జనరల్ లార్సెన్ తెలిపారు. కౌన్సుల్ జనరల్ లార్సన్‌కు దౌత్య సంబంధాల్లో 19 ఏళ్ల అనుభవం ఉంది. వాషింగ్టన్‌లో ఇండియా తరపున తాత్కాలిక డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీగా ఆమె విధులు నిర్వర్తించారు. అక్కడ ఆమె దక్షిణాసియా సంబంధాల మెరుగు కోసం పనిచేశారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన ఇండో పసిఫిక్ రీజనల్ కోఆపరేషన్ ఇన్ ఏ పోస్ట్ కోవిడ్ 19 వరల్డ్ ఆర్డర్ అంతర్జాతీయ సమావేశంలోనూ లార్సన్ ప్రసంగించారు. 2016 నుంచి 2020 వరకు ముంబైలోని యూఎస్ కౌన్సులేట్‌లో డిప్యూటీ ప్రిన్సిపల్ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టారు. కౌన్సులేట్ ఆఫీసుల్లో ఇది రెండవ అత్యున్నత ర్యాంక్ కావడం విశేషం. వాషింగ్టన్ డీసీలోని ఈస్టర్న్ అ÷ర్స్‌లో అధికార ప్రతినిధిగా చేశారు. లిబియా, పాకిస్థాన్, ఫ్రాన్స్, సుడాన్, జెరుసలాం, లెబనాన్ దేశాల్లోనూ ఆమె వివిధ హోదాల్లో పనిచేశారు. ఫారిన్ సర్వీస్‌లో చేరడానికి ముందు.. కౌన్సుల్ జనరల్ లార్సన్ అనేక చోట్ల పనిచేశారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని నేషనల్ పబ్లిక్ రేడియోలో చేశారామె. అక్కడ టాక్ షో ప్రొడ్యూసర్‌గా ఆమె తన విధులు నిర్వర్తించారు. కాలిఫోర్నియాలో అండర్‌గ్రాడ్యుయేట్, గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

## మున్సిపల్ చట్ట సవరణకు అసెంబ్లీ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర శాసనసభ ఆమోదం తెలిపింది. ఆయా సవరణలను రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సభలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సభ ఆమోదించింది. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ గతంలో ఆమోదించిన పురపాలక చట్టానికి.. తాజాగా సభ ముందుకు సవరణలు తీసుకుని వచ్చినట్లు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబాద్‌గా ఉన్నప్పుడు.. మహానగరానికి సంబంధించి 100 వార్డులు ఉన్న సమయంలో అప్పటి జనాభా, అప్పటి వార్డుల సంఖ్య ప్రతిపాదికనగా కో ఆప్షన్ సభ్యుల సంఖ్యను ఐదుకు ప్రతిపాదించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ సంఖ్యను ఐదు నుంచి 15కు పెంచుతున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా పట్టణీకరణ వేగంగా జరుగుతున్న నేపథ్యంలో సమీప గ్రామాల విలీనం, పెరుగు తున్న జనాభా దృష్ట్యా.. కార్పొరేషన్‌లో కూడా కో ఆప్షన్ సభ్యులను అదనంగా పెంచాలని సవరణలు ప్రతిపాదించినట్లు తెలిపారు. రాజ్యసభ సభ్యులు, శాసన సభ సభ్యులకు ఎక్స్ అఫిషియో మెంబర్ షిప్ విషయంలో ఉన్న టైపో ఎర్రర్‌ను సవరించామని, పంచాయతీరాజ్ చట్టం తీసుకుంటే.. మండల పరిషత్, జిల్లా పరిషత్‌లు గానీ నాలుగేళ్ల పాటు అవిశ్వాసం పెట్టకుండా వీలు లేకుండా అందులో చట్టం తీసుకుని వచ్చామో.. మున్సిపల్ చట్టాన్ని కూడా వాటితో పాటు ఒకటే ప్రాతిపదికన.. మూడేళ్లు ఉన్నదాన్ని నాలుగేళ్లకు మారుస్తూ అవిశ్వాసాన్ని తీర్మానాన్ని నాలుగేళ్లకు ప్రవేశపెట్టేలా సవరణ ప్రతిపాదించినట్లు చెప్పారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ బ్యాలెట్ బాక్సులను భద్రపరుచు కునేందుకు.. ఎన్నికల సంఘం వెసులుబాటు కోసం ప్రైవేటు వ్యక్తుల భవనాలు అ÷దదెకు తీసుకునేందుకు సవరణ చేస్తున్నామన్నారు. చెన్నూరు నియోజకవర్గంలోని క్యాతన్‌పల్లి అనే మున్సిపాలిటీ ఉందని, అందులో రామకృష్ణాపూర్ ప్రాంతానికి విస్తరించి ఉందని చెప్పారు. రామకృష్ణాపూర్ బాగా పాపులర్ అనీ, ఇక్కడ సింగరేణి బొగ్గు గనులు ఉన్నట్లు తెలిపారు. స్థానిక ప్రజలు, శాసన సభ్యుడి విజ్ఞప్తి మేరకు క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని రామకృష్ణాపూర్ మున్సిపాలిటీగా పేరును మారుస్తున్నట్లు తెలిపారు. దాంతో పాటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసున్నామన్న కేటీఆర్.. అందులో స్వపక్షం, విపక్షం అని తేడా లేకుండా, పద్ధతి ప్రకారం, శాస్త్రీయంగా గిరిజన ప్రాంతాల్లో భౌగోళిక విస్తీర్ణం ఎక్కువగా ఉండి, జనాభా తక్కువగా ఉన్నా, ఆ ప్రాంత ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షించి కొత్త జిల్లాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆ క్రమంలో ములుగు జిల్లాగా ఏర్పాటైందని, విపక్ష శాసనసభ్యురాలు ప్రాతినిథ్యం వహిస్తున్నప్పటికీ.. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం.. జిల్లాగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ, జిల్లాకేంద్రంగా ఏర్పాటైన ములుగు గ్రామ పంచాయతీగా ఉండడం సబబు కాదు అనే ఉద్దేశంతో ములుగు గ్రామ పంచాయతీ టర్మ్ ముగిసిన తర్వాత.. ఆటోమేటిక్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ కొత్త మున్సిపాలిటీగా ప్రకటిస్తున్నామన్నారు. ములుగు గ్రామ పంచాయతీని మున్సిపల్‌గా మార్చినందుకు సీఎం కేసీఆర్, పురపాలక మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు స్థానిక ఎమ్మెల్యే సీతక్క ధన్యవాదాలు తెలిపారు. మున్సిపల్ పరిధిలో సౌకర్యాలు కల్పించాలని, కలెక్టరేట్ నిర్మాణం వేగంగా జరిగేలా చూడాలని ఈ సందర్భంగా సీతక్క ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పార్లమెంట్ కొత్త భవనానికి అంబేడ్కర్ పేరు

**హైదరాబాద్,సెప్టెంబర్13:** దేశరాజధాని ఢిల్లీలో కొత్తగా నిర్మిస్తున్న పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని తెలంగాణ శాసనసభ తీర్మానించింది.మంత్రి కెటిఆర్ ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని విపక్ష కాంగ్రెస్, ఎంఐఎం కూడా మద్దతు పలకడంతో సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. కొత్త పార్లమెంటు భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరును పెట్టాలనే తీర్మానాన్ని శాసన సభలో మంత్రి కేటీఆర్ ప్రవేశపెట్టారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తూ తెలంగాణ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని ఆయన వెల్లడించారు. మహాత్మాగాంధీకి ఏ మాత్రం తగ్గని మహానుభావుడు అంబేద్కర్ పేరును కొత్త పార్లమెంటు భవనానికి పెట్టడం సముచితంగా ఉంటుందన్నారు. సామాజిక, ఆర్థిక ప్రజాస్వామ్యాన్ని సాధించకుండా .. రాజకీయ ప్రజాస్వామ్యాన్ని సాధించలేమని 1949లోనే అంబేద్కర్ చెప్పారని కేటీఆర్ గుర్తు చేశారు. 'చట్టాలు చేసే ముందు.. సంస్కరణలు చేసే ముందు భారత సమాజాన్ని అర్థం చేసుకోండి' అని చెప్పిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. 'లిబర్టీ, ఈక్వాలిటీ, ఫ్రాటర్నిటీ'తో సమాజం విలసిల్లాలని ప్రవచించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ మార్గదర్శకత్వంలో టీఆర్ఎస్ పనిచేస్తుంది. 'బోధించు.. సమీకరించు.. పోరాడు' అనే అంబేద్కర్ తత్వాన్ని ఆచరణలో చూపిన ఆదర్శ నాయకుడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర శాసనసభ ఆమోదంతో సంబంధం లేకుండానే పార్లమెంటులో సాధారణ మెజారిటీతో కొత్త రాష్ట్రాలు ఏర్పాటు చేయొచ్చని తెలిపే ఆర్టికల్ 3ను రాజ్యాంగంలో పొందుపరిచిన అంబేద్కర్ కు తెలంగాణ జాతి యావత్తు రుణపడి ఉంటుందన్నారు. మరోవైపు ఇదే అంశంపై శాసన మండలిలోనూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే తెలంగాణ వచ్చిందన్నారు. అంబేద్కర్ చూపిన బాటలోనే తాము నడుస్తున్నామని తెలిపారు. స్వేచ్ఛ, సమానత్వం కోరిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ తత్వాన్ని టీఆర్ఎస్ ఆచరణలో చూపిందని మంత్రి తెలిపారు. అంబేద్కర్ లక్ష్యం సమానత్వం అన్నారు. తాను రాసిన రాజ్యాంగం దుర్వినియోగం అయితే, దాన్ని తానే ముందుగా తగులబెడుతానని అన్నారని మంత్రి గుర్తు చేశారు. అంబేద్కర్ చూపిన బాటలోనే తాము నడుస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. భాషా ఆధిపత్యాన్ని, ప్రాంతీయ ఆధిపత్యాన్ని అంబేద్కర్ వ్యతిరేకించినట్లు మంత్రి తెలిపారు. భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీక పార్లమెంట్, టెంపుల్ ఆఫ్ డెమాక్రసీకి పేరు పెట్టడానికి ఇంతకు మించిన వ్యక్తి లేరు కాబట్టి.. అందుకే అంబేద్కర్ పేరును పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి కేటీఆర్ తన తీర్మానంలో కోరారు. కాంగ్రెస్ సభాపక్ష నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మంత్రి ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదం తెలుపడానికి తాము మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావంతో దేశ నిర్మాణం సాగాలన్న అంబేద్కర్ ఆశయాలను భట్టి గుర్తు చేశారు. ఈ దేశంలో స్వేచ్ఛ లేదని, ఎవరైనా స్వేచ్ఛగా మాట్లాడితే, ఐటీ దాడులతో భయపెడుతున్నారని భట్టి ఆరోపించారు. ఈ దేశ సంపద కొన్ని వర్గాలకు మాత్రమే అందుతోందని విమర్శించారు. సోదరభావం ఈ దేశంలో లేకండా పోయిందని భట్టి ఆరోపించారు. ఒకరిపై ఒకరికి విద్వేష పరిస్థితుల్ని సృష్టిస్తున్నారని భట్టి అన్నారు. పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెడితే.. ఈ దేశ నిర్మాణం సరిగ్గా సాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పంజాగుట్టలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తమ తీర్మానానికి మద్దతు తెలిపిన భట్టి, ఇతర నేతలకు మంత్రి కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ మిత్రులు కూడా ఈ తీర్మానానికి మద్దతు తెలిపితే బాగుండేదన్నారు. పంజాగుట్టలో విగ్రహం ఏర్పాటు అంశంపై కేటీఆర్ స్పందిస్తూ.. 125 అడుగుల విగ్రహాన్ని ఇక్కడే, తెలంగాణ ప్రజలు, దేశ ప్రజలు గుర్తు పెట్టుకునే రీతిలో నిర్మిస్తున్నామన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో ఆ విగ్రహ నిర్మాణం సాగుతోందన్నారు. పంజాగుట్టాలో జరిగిన సంఘటనల గురించి మంత్రి కేటీఆర్ వివరణ ఇచ్చారు. గతంలో విగ్రహాలు పెట్టిన విషయాన్ని తానేమీ కాదనడం లేదని, సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం చర్యలు తీసుకున్నట్లు మంత్రి చెప్పారు. కానీ అక్కడకు కూతవేటు దూరంలోనే 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

## ప్రధాని మోడీపై కెసిఆర్ దుష్ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన మీడియాతో మాట్లాడారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రం పై సీఎం కేసీఆర్ దుష్ప్రచారం చేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్‌ను మించిన నియంత, అప్రజాస్వామికవాది మరొకరు లేరన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం గెజిట్‌లో ఎక్కడా లేదని తెలిపారు. విద్యుత్ సంస్థల బకాయిలు తేల్చాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని, డిస్కంలు బాగుండాలని కోరుకుంటూ కేంద్రం గెజిట్ విడుదల చేసిందని తెలిపారు. భవిష్యత్‌లో కోతలు లేని విద్యుత్ అందించాలని చెప్పామన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టాలని తామెందుకు చెబుతామని ప్రశ్నించారు. ఉచితంగా ఇస్తుంటే ఎందుకు వద్దంటామని అన్నారు. రైతుల కోసం కేంద్రం కూడా అనేక కార్యక్రమాలు చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. మాటల గారడీతో ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని.. వచ్చే ఎన్నికల్లో తెరాసను ప్రజలు ఊడ్చేస్తారని కిషన్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. ఈటలపై కక్ష సాధిస్తూ రాజకీయంగా దెబ్బ తీయాలని కుట్రల చేస్తున్నారని మండిపడ్డారు.

# పన్నుల వసూళ్లపై మున్సిపల్ చైర్ పర్సన్ సమీక్ష

**జగిత్యాల సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** మున్సిపల్ కార్యాలయం లో రెవెన్యు విభాగం తో ప్రత్యేక సమీక్ష నిర్వహించిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి





ప్రవీణ్. చైర్పర్సన్ మాట్లాడుతూ.... అధికారులు రెవెన్యూ సమస్యలను ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరగా పూర్తి చెయ్యాలని, అలాగే కచ్చితంగా ఇంటి పన్నులు నీటి పన్నులు షాపింగ్ కాంప్లెక్ కిరాయి లైసెన్స్ ఫీజులు ఎప్పటికప్పుడు వసూలు చెయ్యాలని కలెక్షన్ చేస్తేనే పట్టణం అభివృద్ధి చేసుకోవచ్చు అని తెలిపారు. ఇంటి పన్నులను 100% పూర్తి చెయ్యాలని, నీటి పన్నులు చాలా వరకు బకాయి ఉన్నవి కావున 100% పూర్తి చేస్తూ, డబుల్ కనెక్షన్స్ ఉన్నవాటిని గుర్తించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే షాపింగ్ కాంప్లెక్స్ టాక్స్ ప్రతి నెల కచ్చితంగా వసూలు చేయాలని, ప్రతి షాప్ వారు లైసెన్స్ తీసుకోవాలని తెలిపారు. కలెక్షన్ టీం కో సమన్వయముతో పని చెయ్యాలని తెలిపినారు. ప్రజలు కూడా సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధి కి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యు అధికారి మారుతి, ఆర్ఐ రాజేశ్వర్, బిల్ కలెక్టర్స్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వీఆర్ఏలను అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణం

**చిగురుమామిడి సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తరలి వెళ్లేందుకు సిద్ధమవుతున్న వీఆర్ఏలను అర్ధరాత్రి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడాని బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షుడు బోయిని వంశీకృష్ణ తీవ్రంగా





ఖండించారు.మంగళవారం అరెస్ట్ అయిన వీఆర్ఏలకు సంఘీభావం తెలిపిన అనంతరం చిగురుమామిడి మండల కేంద్రంలో వంశీకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ.... అసెంబ్లీ ముట్టడికి పిలిపించిన వీఆర్ఏలను వారి గ్రామంలో కి వెళ్లి ఇంట్లో నుండి బలవంతంగా తీసుకొని వచ్చి ముందస్తు అరెస్ట్ చేసిన పోలీసులు, వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల హక్కు లను ప్రశ్నించకుండా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం. గత కొన్ని రోజులుగా నిరసనలు చేస్తున్న వీఆర్ఏలు..పే స్కేల్ కొరకు దాదాపు గా 50 రోజులుగా దీక్షలు చేస్తున్న వీఆర్ఏలు, ఇచ్చిన హామీలు నెరవేర్చని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హామీలను అడిగినందుకు ఆందోళన పేరు తో వారి పైన అక్రమంగా కేసులు నమోదు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం..సర్కారు తీరుతో ఆత్మస్థైర్యం కోల్పోతున్న వీఆర్ఏలు, వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీలను కట్టుబడి ఉండి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# అసెంబ్లీ ముట్టడికి వెళ్లిన ఉపాధ్యాయుల అక్రమ అరెస్టులను ఖండించండి

**జనగామ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలను పరిష్కరించడం చేతగాని ప్రభుత్వం తమ సమస్యలను చెప్పుకోవడానికి అసెంబ్లీకి వచ్చే ఉపాధ్యాయులను అక్రమంగా అరెస్టుచేయడం విచారకరమని డిటిఎఫ్ జనగామ జిల్లా అధ్యక్ష్య, ప్రధాన కార్యదర్శులు ఇప్ప రాంరెడ్డి, వి.దివాకర్ రెడ్డి అన్నారు.



శాంతియుత రిలే నిరాహార దీక్షలకు అనుమతించని ప్రభుత్వ అప్రజాస్వామిక విధానమె యుఎస్పీసీ అసెంబ్లీ ముట్టడికి కారణమని, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలకు పరిష్కారం లభించనపుడు ఆందోళనకు గురైన ఉపాధ్యాయులు రోడ్డెక్కి ఉద్యమించాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయ సంఘనాయకులతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని, ఉపాధ్యాయులను అరెస్టులు చేసి నిర్భంధించడం వల్ల ప్రయోజనం లేదన్నారు. హైదరాబాదులో అరెస్టైన వారిలో జనగామ యుఎస్పీసీ బాధ్యులు, కార్యకర్తలు ఇ. రాంరెడ్డి, వి. దివాకర్ రెడ్డి, బి. చొక్కయ్య, దూడయ్య, జి. కళావతి, ఎం.డి. షరీఫ్, బి. నాగేందర్, అఫ్సర్ తదితరులు ఉన్నారు.

# బ్యాంకుల్లో సీనియర్ సీటీజన్స్‌కు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలి

**జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్**

**జగిత్యాల సెప్టెంబర్ 13 (ప్రజామంటలు)** :జగిత్యాల జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ రంగ,ప్రైవేట్ బ్యాంకుల్లో సీనియర్ సీటీజన్స్ కోసం ప్రత్యేక కౌంటర్స్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సీటీజన్స్, పెన్షనర్స్ అసోసియేషన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా సంఘ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా కేంద్రంలో, అన్ని మండలాల్లో ఉన్న ప్రభుత్వ రంగ జాతీయ, ప్రైవేట్ బ్యాంకుల్లో సీనియర్ సీటీజన్స్ కు (వయో వృద్ధులకు) పెన్షన్ డబ్బులు పొందుటకు, ఇతర అవసర పనుల నిమిత్తం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీనియర్ సీటీజన్స్, పెన్షనర్స్, అత్యధిక బ్యాంక్ ఖాతాలు కలిగి ఉన్న ఎస్.బి.ఐ. శాఖల్లో, యూనియన్ బ్యాంకు శాఖల్లో ప్రత్యేక కౌంటర్స్ ఏర్పాటు చేయక పోవడంతో వారు తరచుగా క్యూ లైన్ లో నిల్చుని ప్రభుత్వం ఇస్తున్న నెల నెలా పెన్షన్,రికరింగ్,ఇతర డిపాజిట్ డబ్బులు బ్యాంకుల్లో కట్టడానికి అష్టకష్టాలు పడుతున్నారని, పలువురు క్యూలైన్ లో ఉండి నిలబడే శక్తి లేక కూలబడి పోతున్న సంఘటనలు హృదయ విధారకమన్నారు. జిల్లాలో ప్రైవేట్ బ్యాంక్ అయిన గాయత్రీ బ్యాంక్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు జిల్లా కేంద్రంలో,ఆ బ్యాంకు అన్ని శాఖల్లో తమ వినతికి వెంటనే సీఈవో వనమాల శ్రీనివాస్ స్పందించి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం,ఏ టి ఎం కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం పట్ల తమ సంఘం తరపున గాయత్రీ బ్యాంకు సీఈఓ కు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే జిల్లా కేంద్రం లోని జాతీయ ప్రభుత్వ రంగ యూనియన్ బ్యాంకు తహశీల్దార్ కార్యాలయం ముందరి శాఖలో తమ వినతికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సూచన మేరకు ఆ బ్యాంకు మేనేజర్ స్పందించి మా సీనియర్ సీటీజన్స్ కు మీప్రత్యేక కౌంటర్ ఏర్పాట్లు చేశారన్నారు. ఇప్పటికయినా అన్ని జాతీయ బ్యాంకుల్లో, ముఖ్యంగా ఎస్.బి.ఐ.



బ్యాంకు జిల్లాలోని అన్ని శాఖల్లో సీనియర్ సీటీజన్స్ కు, పెన్షనర్స్ కు, ప్రత్యేక కౌంటర్స్ ఏర్పాటు చేయాలని, ఈ విషయములో మానవ హక్కుల కమిషన్ తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, సీనియర్ సీటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, సహ అధ్యక్షుడు హన్మంత్ రెడ్డి, రఘుపతి, మహిళా కార్యదర్శి బి.కరుణ, విజయ లక్ష్మి, నాయకులు వి.ప్రకాష్, సత్యనారాయణ, గంగాధర్, నారాయణ, యాకూబ్, మనోహర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, జగిత్యాల అధ్యక్షుడు రాజేశ్వర్, ధర్మపురి అధ్యక్షుడు కె. గంగాధర్, మెట్ పల్లి అధ్యక్షుడు రాయల్, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు అలిశెట్టి ఈశ్వరయ్య, శ్యాం సుందర్, రమణ, జిల్లా, డివిజన్స్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమకాలీన సమస్యలపై కవనం, గానంతో చైతన్యం నింపుతున్న కవి, గాయకులు నక్క సురేష్

సమాజంలో అసమానతలు తొలిగిపోవాలి, కుల మతాల గోడలు కూకటివేళ్లతో పెకిలించబడాలి. అంబేద్కర్ భావజాల వ్యాపి విశ్వవ్యాప్తం చేయాలని తమ వంతు పాత్ర పోషిస్తూ సమకాలీన సమస్యలపై కవనం, గానంతో చైతన్యం నింపుతున్న కవి, గాయకులు నక్క సురేష్. నక్క ఎల్లమ్మ, సుదర్శన్ దంపతులకు ప్రథమ పుత్రుడు నక్క సురేష్ జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కీర్తి కలిగిన సాహిత్య మాగాణి ఖిలాషాపురం గ్రామంలో జన్మించారు. వృత్తి రీత్యా లైన్ ఇన్‌స్పెక్టర్ (టిఎస్ఎన్పి డిసీఎల్ కంపెనీ) గా జనగామలో పనిచేస్తూ ప్రవృత్తిగా కవితలు, పాటలు సృజిస్తూ అనేక వేదికలపై కవితలు వినిపిస్తూ పాట పాడుతూ ప్రజా చైతన్యం వైపు పయనిస్తున్నారు. 2000 సంవత్సరం కళా, సాహిత్యరంగాల్లో అరంగేట్రం చేసిన సురేష్ సమకాలీన పరిస్థితులపై అధ్యయనం, సమస్యలపై స్పందించే సుగుణం కలిగి సామాజిక స్పృహ కలిగిన బుద్ధిజీవి. సురేష్ మస్తిష్కం నుండి వచ్చిన "జ్ఞాన పుష్పం" కవిత సంపుటి ప్రింటింగ్ దశలో వుంది. సురేష్ రాసిన అనేక కవితలు వివిధ సంకలనంలోను అగ్రగామి వార పత్రిక,ప్రజాతంత్ర,దళిత శక్తి మాసపత్రిక, ప్రజామంటలు దినపత్రిక లాంటి పలు పత్రికల్లో ప్రచురింపబడ్డాయి. కరెంటు డిపార్ట్మెంట్ లో ఎస్.సి, అండ్ ఎస్.టి అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షునిగా అంబేద్కర్ జయంతి,వర్ధంతులు ప్రతియేటా ఘనంగా నిర్వహిస్తూ ఆయన ఆశయసాధనలో పే బ్యాక్ టు ద సోసైటీ కి అనుగుణంగా కార్యాచరణ కొనసాగిస్తున్న కార్యదక్షుడు నక్క సురేష్. జరసం ప్రధాన కార్యదర్శిగా రెండేళ్లు పలు కార్యక్రమాలు చేశారు. సురేష్ తన మిత్రుడు కలిసి వేసిన పునాదిపై స్వెరోస్ ఇంటర్ నేషనల్ నెట్ వర్క్ ఏర్పడింది. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జనగామ జిల్లా మొదటి అధ్యక్ష, భాద్యతలు స్వీకరించి మహనీయుల అశయసాధన కోసం అంకితభావంతో పని చేశారు."జ్ఞాన పుష్పం" కవిత సంపుటిలో ముందు మాటలో జయధీర్ తిరుమలరావు కవిత్వ కర్తవ్యం తెలిసిన కవి అని అభిప్రాయంలో వెల్లడించారు. కేంద్ర సాహిత్య యువ పురస్కార గ్రహీత డా, పసునూరి రవీందర్ కరోనా పై పోటెత్తిన పాట' అంటూ రాసిన వ్యాసంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది కవులను పేర్కొంటూ కరెంటు కార్మికులపై సురేష్ రాసిన పాటను ప్రత్యేకంగా ప్రస్తుతిస్తూ ప్రశంసించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యమ కవిత భాషీర్ భాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన కవి సమ్మేళనంలో సాహిత్య దిగ్గజాలు వరవరరావు, జయధీర్ తిరుమలరావు, తెలకపల్లి రవి సరసన వేదిక పంచుకోని కవిత గానం, తెలంగాణ ఉద్యమం, జనగామ జిల్లా సాధన ఉద్యమం, ఆర్టీసి కార్మికుల సమ్మెకు మద్దతు పలకడం, సకల జనుల సమ్మెలో కరెంట్ డిపార్ట్మెంట్ ఒక్క రోజు దీక్షలో పాల్గొన్న సందర్భాలు తీపి గుర్తులుగా మిగిలాయి. సాహిత్య సృజనలో తనకంటూ ఒక ప్రత్యేకత వుండాలని నిరంతరం శ్రమిస్తున్న కలం శ్రామికులు సురేష్. గాయకుడిగా పొద్దై పొడిసిందు



దిక్కై నిలిసిందు/
మొక్కై ఎదిగిండు
రాజ్యాంగం రాసిందు అంటూ రమాబాయి, అంబేద్కర్ గొప్పతనం చాటి చెప్పే అంబేద్కరిస్టు. జ్యోతిబా పూలే/
మా బతుకుల్లో వెలుగులు నింపిన వెన్నెల నువ్వేలే
మహాత్మ చదువు నువ్వేలే/ అంటూ సావిత్రి భాయ్ పూలే దంపతుల ఔనత్యాన్ని చాటి చెప్పే ఈ పాటను రికార్డింగ్ కూడా చేశారు. కోడం కుమారస్వామి, డా. పసునూరి రవీందర్ , సాంబరాజు యాదగిరి, పానుగంటి రామమూర్తి, జి.కృష్ణ. జోగు అంజయ్య, జరసం కవి మిత్రులు ఎందరో ఎదుగుదలకు సహకరించారు. తెలంగాణ ఉద్యమం, జనగామ జిల్లా సాధన, ఆర్టీసి కార్మికుల సమ్మెకు, భూనిర్వాసితులు, అఖిల భారత కిసాన్ సభ ఇలా అనేక వేదికలపై మాట, పాట, కవిత్వం వినిపించిన ప్రజ్ఞాశాలి సురేష్. భవిష్యత్తులో కవిత, పాటల సంపుటిలు, ఆడియో, వీడియో రికార్డింగ్స్, వ్యాసాలు రాయాలనే తలంపు కలిగి ఉన్న సురేష్ ఆశయం నెరవేరాలని ఆశిద్దాం.

గుడికందుల కృష్ణ
ప్రజామంటలు రిపోర్టర్
జనగామ,
9440973305

# మంత్రి, మాజీ మేయర్ విభేదాల వల్ల 51,49 డివిజన్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు

**కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** మంత్రి గంగుల, మాజీ మేయర్ రవీందర్ సింగ్ ల మధ్య విభేదాల వల్ల 51, 49 డివిజన్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ బృందం ప్రధాన కూరగాయల రోడ్డు లో తవ్విన డ్రైనేజీ ప్రాంతాన్ని సందర్శించి స్థానిక నివాసదారులు, చిరు వ్యాపారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.... డ్రైనేజీ నీళ్ళు నిలిచి దోమలు, పందులతో దుర్గంధం మధ్య బ్రతుకు వెళ్లదీస్తున్నామని వాపోయారన్నారు. తవ్విరోడ్డు పై వదిలేసిన మట్టిని కూడా చిరు వ్యాపారులే స్వంత ఖర్చులతో అక్కడినుండి తొలగించారని అన్నారు. స్మార్ట్ సిటీ పనులలో అవకతవకలపై నగర కాంగ్రెస్ ఎన్నో సార్లు మాట్లాడమని, టీఆర్ఎస్ నాయకుడే పత్రిక సమావేశంలో కార్పొరేటర్లకుఎంత ముట్టింది చెప్పడాన్నీ ప్రజలు గమనించాలన్నారు. బిజెపి నాయకులు కూడా వాటాలో భాగస్వాము లేనా అందుకు మాట్లాడుతలేరా అన్నారు. అక్కడ తవ్విన డ్రైనేజీని వెంటనే నిర్మించాలని రోడ్డును వెంటనే వేయాలని లేకపోతే నగర కాంగ్రెస్ అక్కడే నిరాహార దీక్ష చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్



బాధ్యులు దన్న సింగ్,లింగంపల్లి బాబు, గుండాటీ శ్రీనివాస్ రెడ్డి, దండి రవీందర్, చంద్రయ్య గౌడ్, గడ్డం విలాస్ రెడ్డి, కొరివి అరుణ్ కుమార్, జీడి రమేష్, దీకొండ శేఖర్, సాలేమొద్దిన్, నాగుల సతీష్, మామిడి సత్యనారాయణ రెడ్డి, ఎం హెచ్ జోహార్, శేభాన, శేహన్న, కీర్తి కుమార్, జాఫర్, జిలకర రమేష్, అష్రాఫ్, మంద మహేష్, హనీఫ్, అ్మత్, రాజ్ కుమార్, కమల్ పాల్గొన్నారు.

కరీంనగర్ పట్టణం 8వ డివిజన్ అల్గునూర్ చౌరస్తా నుండి ఎన్టీఆర్ స్మారక విగ్రహం వరకు డివైడర్ రేలింగు పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, డివిజన్ కార్పొరేటర్ సల్ల శారద రవీందర్



# గోషా మహల్ పోలీస్ స్టేషన్‌లో జనగామ ఉపాధ్యాయులు

**జనగామ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం లో ప్రభుత్వం అనుసరిస్తున్న దాటవేత ధోరణి కి నిరసనగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు



ఛలో అసెంబ్లీ కార్యక్రమంలో జనగామ జిల్లా నుండి చాలా మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న ఉపాధ్యాయులను అరెస్ట్ చేసి పలు పోలీస్ స్టేషన్స్ లో నిర్బంధించారు. గోషా మహల్ పోలీస్ స్టేషన్ లో టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రావు, కోశాధికారి సుధీర్ రెడ్డి , జిల్లా కార్యదర్శి మదురి వెంకటేష్, బచ్చన్నపేట అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎం. కృష్ణమూర్తి, జి. కనకయ్య, సుభాష్ లను అరెస్టు చేశారు.

# బియన్ఆర్ కేఎస్ జిల్లా మహాసభ కరపత్రం ఆవిష్కరణ

**జనగామ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** బియన్ఆర్ కేఎస్ రాష్ట్ర



వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల ఐలయ్య, శ్రమశక్తి అవార్డు గ్రహీత జనగామ జిల్లా అధ్యక్షులు రాస మల్ల కొమురయ్య పిలుపు మేరకు జనగామ జిల్లాలోని జూబ్లీ ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా సదస్సుకు భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని రఘునాథపల్లి మండల కేంద్రంలో పశువుల ఏలియా ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి బొమ్మర్ల యాకయ్య, మండల ప్రధాన కార్యదర్శి పోకల శ్రీనివాస్, కోశాధికారి కదారి శ్రీనివాస్, మండల సహాయ కార్యదర్శి చందుపట్ల సుధాకర్, మాజీ మండల అధ్యక్షులు కందుల గణేష్, గుండా ఎల్లయ్య, కందుల సంపత్, కొత్తపెల్లి ఎల్లేష్, గంపల పరుశరాములు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకులు ముందస్తు అరెస్ట్

**జనగామ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** మాజీ టీపీసీసీ పొన్నాల



లక్ష్మయ్య ఆదేశాల మేరకు వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి చలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా వీఆర్ఏలకు మద్దతుగా హైదరాబాద్ వెళుతున్న జనగామ యువజన కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టు అయినవారిలో జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యండి. మాజిద్, సౌద మహేష్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ యండి ఫయాజ్, పులిగిల్ల శివ యాదవ్, బెజడి హరీష్ ఉన్నారు.

# చలో అసెంబ్లీకి తరలిన టిపిటీఎఫ్ నేతల అరెస్ట్

## నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**జగిత్యాల సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ చలో అసెంబ్లీ కై హైద్రాబాద్ తరలిన యూఎస్పీసి నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. జగిత్యాల కేంద్రంగా పోలీసు నిర్బంధాలను తప్పించుకొని టి పిటీఎఫ్ నేతలు చలో అసెంబ్లీకి మంగళవారం తరలివెళ్లారు. ఈ నెల 11 నుంచి 23 వరకు ఇందిరాపార్కు వద్ద నిర్వహించ తలపెట్టిన రిలే దీక్షలకు ప్రభుత్వ




అనుమతి నిరాకరణ నేపథ్యంలో ఎక్కడికక్కడే టి పిటీఎఫ్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. అందులో జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోగ రమేష్ పలువురు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా రమేష్ పంపిన ప్రెస్ నోట్ లో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా వివిధ రూపాల్లో ప్రభుత్వానికి తమ ఆవేదన తెలియజేస్తూ వస్తున్నామన్నారు. అయినా ప్రభుత్వ చర్యల్లో ఎలాంటి మార్పు లేకపోవడంతోనే యూఎస్పీసి ఇచ్చిన పిలుపుతో చలో అసెంబ్లీకై తరలిపోయామన్నారు. గత ఎనిమిది ఏండ్లుగా ప్రభుత్వ నిర్లక్ష్యం తొలగలేదని విద్యా, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ప్రధానమైన 16 డిమాండ్లతోపాటు వివిధ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవచూపాలని రమేష్ డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో టిపి టీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్, బీర్పూర్, ధర్మపురి మండలాల ప్రధాన కార్యదర్శులు కదారి ప్రకాష్, గొడుగు మధుసూదన్, బీర్పూర్ మండల ఉపాధ్యక్షులు ఆర్మూర్ బీమరాజ్ లు ఉన్నారు.

# ప్రజల బలిదానాలకు నివాళి అర్పించాల్సిందే!



విమోచన దినోత్సవం జరపడం అంటే దాష్టీకాలను ఎండగట్టడం మాత్రమే. ఆనాటి అరాచాకాలను గుర్తు చేసుకోవడం. ఆనాటి ఘటనల్లో మరణించిన ప్రజలకు నివాళి అర్పించడం. ఎందరో అమాయక స్త్రీలు తమ మానప్రాణాలు కోల్పోయి బలిదానం అయ్యారు. వారిని స్మరించుకుని వారికి నివాళి అర్పించడం మాత్రమే. నిజాం లొంగిపోయిన రోజు అనడం కంటే ఓ నిరంకుశుడిని పారదోలిన కారణంగా హైదరాబాద్ విమోచన దినం జరపడం అన్నది తప్పులేదు. ప్రపంచ చరిత్రలో పోరాటాలన్నీ నిరంకుశుల మీద దాడుల కోసం జరిగినవే. వాటిని స్వాతంత్ర్య దినాలుగాగానే జరుపుకుంటున్నారు. తెలంగాణ విముక్తం కూడా ఒక స్వాతంత్ర్య దినోత్సవం లాంటిదిదే. క్రూర రాచరిక తరహా పాలన నుంచి విముక్తి జరిగిన రోజుగా గుర్తించాలి. నిజాం నిరంకుశాలను, రజాకార్ల ఆగడాలను ఎదరించడానికి జరిగిన పోరాటం ముమ్మాటికి తిరుగబాటుచరిత్రే అవుతుంది. చైనా,రష్యాల్లో జరిగిన పోరాటలకు ఇది తక్కువేం కాదు. అయినంత మాత్రాన విమోచన దినోత్సవంజరపరాదని అన్నవాళ్లు మూర్ఖులు కాక మరోటి కాదు. దీనిని విస్మరించేలా చేయడం పాలకులకు మంచిది కాదు. ఖాసింరజ్వీ ఘాతుకాలకు అంతులేని చరిత్ర ఉంది. అదంతా చదువుతుంటే రక్తం మరిగిపోతుంది. నిజాం గురించి, ఆ పాలన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. విముక్త తెలంగాణ జరిగిన సెప్టెంబర్17న విమోచన ఉత్సవాలు జరుపుకోవాలన్న ఆకాంక్షలను గత ప్రభుత్వాలతో పాటు, తెలంగాణ ప్రభుత్వం కూడా విస్మరించడం ద్వారా చరిత్రను అపహాస్యం చేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత దీనిని ఘనంగా జరపాల్సిన ప్రభుత్వం దానిని దాటవేయడం ద్వారా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. దీనిపై తెలంగాణ ఉద్యమ సమయంలో మాట్లాడిన నేతలు ఇప్పుడు మాట్లాడకపోవడం మరింత అవమానకరం. తెలంగాణలో రజాకార్లు చేసిన ఘాతుకం రక్తచరిత్రకు తార్కాణం. వారి దాష్టీకానికి ప్రజల మాన,ధన, ప్రాణాలు పోయాయి. అన్నింటికి మించి ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మలు ఆడించారు. ఇక అత్యాచార ఘటనలకు అంతేలేదు. భర్తల ముందే మహిళలపై సామూహిక అత్యాచారాలకు తెగబడ్డారు. అడ్డొచ్చిన మహిళల భర్తలను అడ్డంగా తెగనరికారు. గతంలోకి వెళితే... ఆఖరి నిజాంకాలంలో, క్రూరభూస్వామ్యం పడగలెత్తి గ్రామాలను పీడించుకుని తింటున్న ప్పుడు, ప్రజలు తిరగబడ్డారు. పోరాడారు. భూములు ఆక్రమించుకుని పంచు కున్నారు, మరోవైపు నిజాం ను కీలుబొమ్మ చేసుకున్న రజాకార్లు కమ్యూనిస్టులపైన, కొన్ని చోట్ల కాంగ్రెస్ వారిపై, ప్రభుత్వ వ్యతిరేకత ఎక్కడ ఉంటే అక్కడ దౌర్జన్యాలు చేశారు. భూస్వాముల గడీల్లో ఆశ్రయం పొందుతూ వారి తరపున దాడులు చేశారు. పెద్ద ఎత్తున రక్తపాతం జరిగింది. బైరాన్‌పల్లి, పరకాల ఇలా ఎన్నోచోట్ల అరాచ కాలకు అడ్డూ అదుపులేకుండ ఆపోయింది. కేవలం జలియన్‌వాలా బాగ్ గురించి మాత్రమే చెప్పుకుంటాం. పరకాలలో నరమేథం సాగింది. బైరాన్‌పల్లిలో ఆడవాళ్లను నగ్నంగా బతుకమ్మ లను ఆడించారు. పొలాల పై దాడులు చేశారు. ధాన్యాన్ని తరలించారు. క్రూరంగా హింసించారు. బహుశా భారతదేశ చరిత్రలో ఇంతటి దారుణాలు జరిగినా స్వాతంత్ర్య పోరాటం కారణంగా ఇవన్నీ మరుగున పడిపోయాయి. మరోవైపు నిజాం, భారత, పాకిస్థాన్ దేశాలు రెంటితోనూ తాను కలవబోనని, స్వతంత్రంగా ఉంటానని ప్రకటించాడు. ఓ దశలో పాక్‌లో కలవడానికి కూడా సిద్ధం అని ప్రకటించాడు. భారత ప్రభుత్వంతో ఆ విషయమై చర్చలు, వాదాలు సాగుతూ ఉండగానే, మరో వైపు కమ్యూనిస్టుల పోరాటం సాగుతూ ఉన్న దశలోనే, భారత ప్రభుత్వం సైనికచర్య జరిపింది. నిజాం లొంగిపోయాడు. నిజాం లొంగడానికి అంతా సాజావుగా సాగలేదు. ఆనాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ సైనిక చర్య తీసుకుని ఉండకపోతే హైదారాబాద్ సంస్థనం చరిత్ర మరోలా ఉండేది. అన్ని సంస్థానాలను విలీనం చేసిన సందర్భంగా ఎలాంటి పేచీ రాకున్నా కాశ్మీర్ విషయంలో మొన్నటి దాకా పంచాయితీ తేలలేదు. 370 రద్దుతో మొన్నటికి మొన్న అది సంపూర్ణంగా భారత్‌లో విలీనం అయ్యింది. తెలంగాణ విషయంలో కూడా నెహ్రూ జోక్యం ఉండివుంటే కాశ్మీర్ లాంటి పరిస్థితి మనకు ఉండేది. అయితే తెలంగాణలో రజాకార్ల పాలనలో జరుగుతన్న అరాచాకాలను అందరూ ఎదరించి ప్రాణాలు కోల్పోయారు. నిరంకుశ రాచరిక తరహా పాలన స్థానంలో ప్రజాప్రాతినిధ్య పాలన కోసం జరిగిన పోరాటం అంతా ఇంతాకాదు. తెలంగాణ అంతర్భాగంగా ఉన్న హైదరాబాద్ రాజ్యంలో జరిగింది జాతీయోద్యమం కాకున్నా అరాచక పాలనను అంతమొందించేందుకు ప్రజలు సాయుధ పోరాటం చేయాల్సి వచ్చింది. గాంధీతో సహా కాంగ్రెస్ వారు ఆనాడు ఇక్కడి ప్రజల గురించి పట్టించు కోలేదు. ఇక కమ్యూనిస్టులు చేసింది భూస్వామ్యానికి వ్యతిరేకంగా భూమికోసం విముక్తి పోరాటం మాత్రమే. అయితే రజాకార్ల దాష్టీకానికి ప్రజలు సమాయత్తం అయినప్పు డు అంతా కలసి కదిలారు. చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య లాంటి వీరులు చేసిన త్యాగం తక్కువేం కాదు. 1948 సెప్టెంబర్ 13–17 మధ్య జరిగింది భారత ప్రభుత్వం హైదరాబాద్ రాజ్యంపై జరిపిన పోలీసు చర్య కారణంగా హైదరాబాద్ సంస్థానం భారత్‌లో విలీనం అయ్యింది. ఈ చర్యను కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించడం తో పాటు, ప్రజలు కూడా సంతోషించి సంబరాలు చేసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏడాదికి జరిగిన విముక్తి పోరాటం కావడంతో ప్రజల్లో సహజంగానే ఆనందం వెల్లి విరిసింది. బానిస సంకెళ్లు తెగినందుకు ఆనందిం చారు. అయితే తాజాగా కేంద్రం విమోచన దినోత్సవం జరపాలని నిర్ణయించడంతో రాష్ట్ర ప్రభుత్వం కూడా జాతీయ సమైక్యతా దినం పేరుతో మూడ్రోజుల ఉత్సవాలకు నిర్ణయించింది. దీనిని విమోజన దినంగా, స్వాతంత్ర్య దినంగా జరపాలని అన్ని పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క కూడా అసెంబ్లీ వేదికగా దీనిని మరోమారు ప్రస్తావించడం విశేషం.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## నాలుగు లక్షణాలు

రవి ఆరవతరగతి చదువుతున్నాడు. రవి నాన్న రామనాథానికి పద్యాలు అంటే ఇష్టం. వేమన ,సుమతి మొదలగు శతకాల పద్యాలలోని జీవిత సత్యాలు, మంచివిషయాలు అంటే ఆయనకు ప్రాణం. కానీ రవికి పట్టుమని పది పద్యాలు రావు. చదువులో కూడా అంతంత మాత్రమే.
"పద్యాలు నేర్చుకో! జీవితానికి అవసరమైన విలువలతో కూడిన మంచి విషయాలు తెలుస్తాయి."అని రామనాథం అనేకసార్లు చెప్పాడు. రవి పద్యాలు పలికిస్తే పలకడు. గుర్తుపెట్టుకోవడం కష్టమైన పని అంటాడు. ఒకరోజు ఆదివారం ఇంటి బయట పద్యాలు వినిపిస్తే రవి, రామనాథం బయటకు వచ్చారు. కిరీటాలు, హారాలు, భుజకీర్తులు, బాణాలు, గద, ధగధగ మెరిసిపోయే దివ్య వస్త్రాలు ధరించి శ్రీరాముడు, లక్ష్మణుడు, ఆంజనేయుడు, శూర్పణఖ వేషధారణతో పద్యాలు పాడుతు న్నారు. వారు హావభావాలతో, మధురమైన ఖంఠంతో, రాగయుక్తంగా పాడుతున్న పద్యాలు, వారి వేషధారణ రవిని ఎంతగానో ఆకర్షిం చాయి.




రామనాథం వారితో "మీరు రాగయుక్తంగా ఎన్నో పద్యాలు పాడుతుంటారు. సంభాషణలు చెబుతుంటారు కదా! ఏమి చదువుకున్నారు?" అన్నాడు.
"మేము పెద్ద చదువులు ఏమీ చదువుకోలే దండీ. ఐదవతరగతి వరకు మాత్రం చదివాము" చెప్పారు.
"మరి ఇన్ని కఠినమైన పద్యాలు, సంభాష ణలు ఎలా నేర్చుకున్నారు?" అడిగాడు రామనాథం.
"ఇది మా వృత్తి కదా! మా పెద్దలు పాడుతుంటే ఏకాగ్రతతో విని నేర్చుకున్నామని" చెప్పారు.
"నాన్నా!వేషాలు వేసుకుని ఇంతబాగా పద్యాలు పాడుతున్నారు. ఎవరు వీళ్లు?" అని అడిగాడు రవి.
"వీరిని పగటి వేషాలవారు అంటారు. వీరు పగటి వేషాలను ఒక ఆచారంగా, సాంప్ర దాయంగా, సంస్కృతిగా నేర్చుకుంటారు. వీరు ఇతిహాసకథలైన రామాయణం, భారతములను అనుకరించి, అందలి ప్రముఖపాత్రలను వేషాలుగా ధరించి, గ్రామాలలోను, పట్టణాల లోనూ తిరుగుతుంటారు. వారి కళతో అందరినీ అలరిస్తూ ఉంటారు. పగటివేషాలు సజీవకళారూపాలు. ఈకళను వృత్తిగా చేసుకుని భుక్తి పొందుతుంటారు. ఊరి వారంతా వీరి కళను మెచ్చి కానుకలు, ధాన్యం,బట్టలు ఇస్తారు. తరతరాలుగా వారు పెద్దలనుండి కష్టమైన ఈకళను నేర్చుకుంటారు. పెద్దగా చదువులేకున్నా వారు మనసుపెట్టి పట్టుదలతో, ఏకాగ్రతో, ఇష్టంతో, కృషిచేసి నేర్చుకుంటారు. పట్టుదల, ఏకాగ్రత, ఇష్టం, కృషీ ఉంటే ఏదయినా అభ్య సించవచ్చు. ఏదీ అసాధ్యం కాదు. ఈనాలుగు లక్షణా లు అభివృద్ధికి అస్త్రాలు. అనుకున్నది సాధించవచ్చు" చెప్పాడు రామనాథం.
" నాన్నా! నేను కూడా ఈ నాలుగు లక్షణాలతో బాగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరు కుంటాను." అన్నాడు రవి.
ఆమాటలకు రామనాథం సంతోషించాడు.

- డి.కె.చదువులబాబు
ప్రొద్దుటూరు, 9440703716

## నేను మొదట మా అమ్మ నుంచి భాషను నేర్చుకున్నాను

నా పిచ్చి గానీ, నేనేమిటీ..మనమంతా మన తల్లుల నుంచే భాష నేర్చుకున్నాం. పిదప తండ్రి, కుటుంబ సభ్యులు, బడిలోని గురువులు,స్నేహితులు, పుస్తకాలు..
ఇట్లా మన భాషాపరిధి విస్తరించింది. ఐతే, తల్లి ప్రభావం మాట్లాడే భాష విషయంలో ఎక్కువని నా భావన.
ఈనాడు దాదాపు మా అమ్మ మాట్లాడిన మాటలు సాధ్యమైనంత వరకు గుర్తుకు తెచ్చుకుని మీతో పంచుకుంటాను.

1. ఎమో..'తోకెంబడి నారాయణ తీరుగ' నా ఎంబడి తల్గినవేందిరా?)
2. నీ పోరగాండ్లకునే పారేత్తు...ఇగ మనిషికింత 'శీరుక తినుండ్రి' నన్ను
3. మా పిల్లలు ఎవ్వలు గూడ నోట్లె గిలాస కుచ్చుకుని నీల్లు తాగరు. అట్ల 'కట్టడ' చేసిన.(శబ్దరత్నాకరం లో 'కట్టడి' లేదు)
4. బిడ్డా!నాకు ఈ 'ఒత్తడి' వశపడ్తలేదురా (శబ్దరత్నాకరలో 'ఒత్తిడి' లేదు)
5. వొగాది పండుగ్గోలె 'పచ్చడ'తాగాలె బిడ్డా!వద్దనద్దు




6. 'దిక్కు సక్కి'లేనోల్ల బతుకులే ఎర్తం(చక్కి సక్కి ఐందిచక్కి అంటే స్థానం మొ.న అర్థాలు. చ... దంత్యం)
7. నాలుగు 'సప్పరిత్తె' తెలుస్తది పోరనికి (చప్పటించు అనేది సప్పరించు ఐంది. అంటే చఱచు,కొట్టు అని)
8. నాకు పని జేసి జేసి'పటమారుతుంది'రా! (పటిమ ఆరడమే పటమారడం. యశోదా రెడ్డి వివరణ)
9. వారీ..నడుం 'టింగ్'మనెరా పనుల తోని
10. నాకు రోజు'సర్కస్'జేసినట్టే వుంది పో
11. నాకు 'కస్రత్'జేసినట్టయితుంది అల్కుపూతల్తోని
12. 'శెర'ల పడ్డట్టాయె పాపం గా పిల్ల బతుకు
13. వాన్ని 'జేల్కాన'ల ఏసిండ్రట!
14. 'మన్నుల గాడి', 'మాల్గాడి'..ఇట్ల రెండుంటయి
15. ఆ..మా అయ్యవు గాదు..'కొండకు ఎదురు చూసి నట్లు'చూసినం నీ కోసం
16. తానం జేత్తె వారీ 'వెయ్యి ఏనుగుల బలమస్తది'
17. నన్ను'వద వద చేస్తున్నరేందిరా?'
18. 'నీ నోట్లె రాయి వడ!'
19. ఇప్పుడే 'సాన్పు'జల్లిన ('చానపి'.. శబ్ద రత్నాకరం)
20. వాడు 'బండు'కడుగుతున్నడు (బండ బూతులనే అర్థంలో...శబ్దరత్నాకరంలో 'బండు'వుంది.)

మనమంతా మన తల్లులు మాట్లాడిన మాటల్ని నిఘంటువులతో పోల్చి చూస్తే చాలా పదాలు సరిగా ఉన్నాయని తోస్తుంది. కారణం..ముందు మాట్లాడే భాషే వుండి తర్వాత రాత భాషా,సాహిత్య భాషలూ రావటం.

-నలిమెల భాస్కర్

## ఘటనాస్థలాన్ని పరిశీలించిన మంత్రి తలసాని

### అధికారులతో సమీక్షించి సహాయక చర్యలు

### ప్రమాద వివరాలను వివరించిన కమిషనర్ సివి ఆనంద్


**హైదరాబాద్,సెప్టెంబర్13:** సికింద్రాబాద్ ఎలక్ట్రిక్ స్కూటర్ల షోరూంలో భారీ అగ్నిప్రమాదం సంభవించిన ఘటనపై మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ సమీక్షించారు. విషయం తెలిసిన వెంటనే సంఘటనా స్థలం సందర్శించి అధికారులతో సమీక్షించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, అగ్నిమాపక శాఖ డైరెక్టర్ జనరల్ సంజయ్‌కుమార్ జైన్, ప్రాంతీయ అగ్నిమాక అధికారి వి.పాపయ్య, జిల్లా అగ్నిమాపక అధికారి మధుసూధన్, హైదరాబాద్ పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ సంఘటనాస్థలానికి చేరుకుని, సహాయకచర్యలను సమీక్షించారు. ప్రమాద ఘటనపై సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ ఈ ప్రమాదంలో 8 మంది మృతిచెందినట్లు వెల్లడించారు.

ఫస్ట్, సెకండ్ ఫ్లోర్‌లో ఉన్నవారు ఊపిరాడక చనిపోయారని తెలిపారు. పైనుంచి దూకిన వారికి తీవ్రంగా గాయాలయ్యాయని సీపీ తెలిపారు. ప్రమాద సమయంలో రూబీ లాడ్జిలో 24 మంది టూరిస్టులు ఉన్నట్లు పేర్కొన్నారు. నాలుగు ఫ్లోర్లలో మొత్తం 23 రూమ్స్ ఉన్నాయన్నారు. ఈ–స్కూటర్ షోరూమ్ వ్యాపారి రంజిత్ సింగ్ బగ్గపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రంజిత్ సింగ్ బగ్గ పోలీసుల అదుపులో ఉన్నాడని తెలిపారు. గాయపడినవారు గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. అగ్ని ప్రమాద ఘటనపై అధికారులు దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు.

## రాజకీయ సాహిత్య సవ్యసాచి బూర్గుల

### సెప్టెంబర్ 14... బూర్గుల రామకృష్ణారావు వర్ధంతి

అపర చాణక్యునిగా పేరెన్నిక గన్న దివంగత ప్రధాని పివి నరసింహారావుకు ఆయన గురువు. ఆయన న్యాయవాది, బహుభాషా వేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు, రాజనీతిజ్ఞుడు. హైదరాబాద్ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవస్థాపకుల్లో ఒకరు. సాహితీ వేత్త. బహు భాషా కోవిదులు. రెండు రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసిన తొలితరం కాంగ్రెస్ నాయకులు. ఆయనే హైదరాబాద్ రాష్ట్రానికి ప్రజల ద్వారా ఎన్నికైన మొట్టమొదటి, చిట్టచివరి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ బూర్గుల రామకృష్ణారావుతో పీవీకి ప్రత్యేక అనుబంధం ఉండేది. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు గురువు ఆయన. బూర్గుల న్యాయవాదిగా పనిచేసే రోజుల్లో ఆయన వద్ద పి.వి. సహాయకునిగా పనిచేయడమే కాకుండా రాజకీయాల్లో ఆయన వారసునిగా ఎదిగారు.
రామకృష్ణరావు వికంబి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ విదియ 1899 మార్చి 13 న నరసింగరావు, రంగనాయకమ్మ దంపతులకు కల్వకుర్తి తాలూకా పడకల్లు గ్రామంలో తమ మాతామహులైన వెల్దండ శేషారావు గారి ఇంట జన్మించారు. ఇంటి పేరు పుల్లం రాజు. అయితే స్వగ్రామమైన బూర్గుల నామమే ఇంటి పేరుగా మారింది. ధర్మవంత్ స్కూలు (హైదరాబాద్) లో ప్రాథమిక విద్యను అభ్యసించారు. 1915లో మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులయ్యారు. పూణె లోని ఫెర్గూసన్ కళాశాలలో బీఏ (హానర్స్) డిగ్రీ చదివారు.
బొంబాయి విశ్వవిద్యాలయంలో న్యాయశాస్త్రం అభ్యసించి ఎల్.ఎల్.బి. పట్టాను పొందారు. న్యాయశాస్త్ర విద్యార్థిగా ఉన్నప్పుడు ఇండియన్ సోషల్ రీఫార్మర్ పత్రికలో వరకట్న దురాచారాన్ని ఖండిస్తూ ఆంగ్లంలో వ్యాసాలు రాసి పాఠకులు, సంపాదకుల మన్ననలు పొందారు. 1922లో ఆంగ్ల ప్రభుత్వం వారు బీరార్ ను నిజాంకు ఇచ్చివేయాలని కూడా పై పత్రికల్లోనూ, ఉర్దూ పత్రికల్లోనూ వ్యాసాలు రాశారు.
బొంబాయి విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ (లా డిగ్రీ) పూర్తిచేసి, హైదరాబాద్‌లో న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. బూర్గుల దగ్గర పివి నరసింహారావు జూనియర్ లాయర్‌గా పనిచేశారు. 1923లో హైదరాబాదులో న్యాయవాద వృత్తి ప్రారంభించి అగ్రస్థాయికి చేరారు. న్యాయవాదిగా ఉంటూనే, రాజకీయాల్లో పాల్గొన్నారు.
ఆంధ్రోద్యమం, గ్రంథాలయోద్యమం, భూదానోద్యమం మొదలైన వాటిలో పాల్గొన్నారు. మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి మొదలైన వారితో కలిసి పనిచేసారు. శ్రీకృష్ణ దేవరా యాంధ్ర భాషా నిలయంకు అధ్యక్షుడిగా, కార్యదర్శిగా పనిచేసారు.
హైదరాబాదు రాష్ట్ర కాంగ్రెసు వ్యవస్థాపకుల్లో బూర్గుల ప్రముఖులు. పార్టీ తరపున ఆయన అనేక కార్యక్రమాలకు నేతృత్వం వహించాడు. 1931లో నల్గొండ జిల్లా దేవరకొండలో జరిగిన ఆంధ్రమహా సభకు బూర్గుల అధ్యక్షత వహించారు. శాసనోల్లంఘన ఉద్యమం లోను, క్విట్ ఇండియా ఉద్యమం లోను పాల్గొని కారాగార వాసం అనుభవించారు. 1948లో పోలీసు చర్య తరువాత హైదరాబాదు రాష్ట్రం ఏర్పాటు అయి, వెల్లోడి ముఖ్య మంత్రిగా సైనిక ప్రభుత్వం ఏర్పడినపుడు, ఆయన రెవిన్యూ, విద్యాశాఖల మంత్రి అయ్యారు. రెవెన్యూ మంత్రిగా వినోబాభావే ప్రారంభించిన భూదానోద్యమానికి చట్టబద్ధత కల్పించారు.
1952లో మొదటిసారి హైదరాబాదు రాష్ట్రానికి ఎన్నికలు జరిగిపుడు, మహబూబ్ నగర్ జిల్లాలోని షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి హైదరాబాద్ శాసనసభకు ఎన్నికయ్యారు. ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి అయ్యారు. పూర్తి మెజారిటీ లేకున్ననూ, మంత్రివర్గంలో సంపూర్ణ సహకారం లేకున్ననూ, పరిపాలన దక్షుడైన ముఖ్య మంత్రిగా పేరుగాంచారు. 1956లో హైదరాబాదు రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే ప్రాంతాలను విడదీసి, కోస్తా, రాయలసీమ లతో కలిపి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటు అయినపుడు, కొత్త రాష్ట్రానికి నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రి కాగా, బూర్గుల, కేరళ రాష్ట్రానికి గవర్నరుగా నియుక్తులై, 1960 వరకు కేరళ గవర్నరుగా పనిచేసి, తరువాత 1962 వరకు ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా కొనసాగారు. 1948 జనవరిలో ప్రభుత్వ ఏజెంట్ జనరల్‌గా హైదరాబాద్ వచ్చిన కె.యం. మున్షీని నిజాం ఆజ్ఞలకు విరుద్ధంగా అందరికన్నా ముందే సందర్శించి పాలకుల ఆగ్రహానికి గురయ్యారు. ఆ సంవత్సరంలోనే హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాయకులై ప్రజా ఉద్యమానికి సారథ్యం వహించారు. హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం కావడానికి కృషి సల్పిన తీరు విశేషమైనది. రాజకీయ రంగంలోనే కాకుండా సాంఘిక సాంస్కృతిక రంగాల్లో ఆయన చేసిన సేవ ప్రత్యేకమైనది. ఖాదీ బోర్డు విచారణ సంఘం, మధ్యప్రదేశ్ విషయ పరిశీలన సంఘం, ఆంధ్రప్రదేశ్ భారత్ సేవక సమాజం అధ్యక్షులుగా ఉన్నారు. చరిత్ర, శాస్త్ర విజ్ఞానాల తెలుగు ఉర్దూ అకాడమీ, భారతీయ విద్యాభవన్, ప్రశాంతి విద్వత్ పరిషత్ అధ్యక్షులుగా విశేష సాంస్కృతిక సేవలందించారు. క్లాసికల్ లాంగ్వేజి కమిషన్ సభ్యులుగా, దక్షిణ భారత హిందీ ప్రచార సభ, సంస్కృత పరిషత్‌ల ఉపాధ్యక్షులుగా భాషా సేవలు అందించారు. ఆయన అనేక భాషలలో నిష్ణాతులు. అవన్నీ ఆయన సొంతంగా,



ఆసక్తితో నేర్చుకున్నవే. అర్ధరాత్రి వరకు ఫైళ్లలో నిమగ్నమై, తర్వాత బూర్గుల సంస్కృతంలో మునిగి తేలేవారు. బూర్గుల బహు భాషావేత్త, సాహితీవేత్త. తెలుగు, హిందీ, ఆంగ్లం, కన్నడ, మరాఠీ, ఉర్దూ, పారశీక, సంస్కృత భాషల్లో బూర్గులకు ప్రావీణ్యం ఉంది.
మహారాష్ట్రలో చదివే రోజుల్లోనే ఆంగ్లంలో కవితలు, సానెట్లు, వ్యాసాలు రాసి కాలేజీ సంచికలో ప్రచురించారు. థామస్ గ్రే ఎలిజీని 'మృత సంస్మృతి' పేరుతో స్వతంత్ర రచన అనిపించే విధంగా అనువదించారు. ఆంగ్ల భాషలో ఆయన స్వయంగా రచించిన భావగీతాలు 'ద డ్రీమ్ ఆఫ్ పొయెట్రీస్ అండ్ అదర్ పోయెమ్స్' పేరుతో వెలువడ్డాయి.
పారశీక వాఙ్మయ చరిత్ర ఆయన రచనలలో పేరు పొందినది. జగన్నాథ పండితరాయల లహరీ పంచకమును, శంకరాచార్యుల సౌందర్య లహరి, కనకధారా స్తవమును తెలుగులోకి అనువదించారు. కృష్ణ శతకం, సంస్కృతంలో శ్రీ వెంకటేశ్వర సుప్రభాతం, శారదస్తుతి, గౌరీస్తుతి, వాణీస్తుతి, లక్ష్మీస్తుతి, శ్రీకృష్ణాష్టకం, రెడ్డి రాజుల కాలం–మత సంస్కృతులు (పరిశోధనా వ్యాసం) మొదలైనవి ఆయన ఇతర రచనలు. అయన రచించిన వ్యాసాలు 'సారస్వత వ్యాస ముక్తావళి' పేరుతో అచ్చయింది. పండిత రాజ పంచామృతం, కృష్ణశతకం, వేంకటేశ్వర సుప్రభాతం, నర్మద్.గీతాలు, పుష్పాంజలి, తొలిచుక్క (కవితలు), నివేదన (కవితలు), పారశీక వ్మాయ చరిత్ర మొదలైన గ్రంథాలు వెలువరించడమే కాకుండా ఎన్నో కావ్యాలకు పీఠికలు రాశారు. అనువాద రచనలు కూడా చేశారు. వానమామలై, కాళోజీ, దాశరథి, నారాయణరెడ్డి ప్రోత్సాహంతో 'తెలంగాణ రచయితల సంఘం' ఏర్పాటు చేసి సాహితీలోక ప్రసిద్ధులైనారు.
ఆయనకు1953లో ఆంధ్ర విశ్వ విద్యాలయం అయనకు డాక్టర్ ఆఫ్ లిటరేచర్ గౌరవపట్టాను ప్రదానం చేసింది. 1956లో ఉస్మానియా విశ్వ విద్యాలయం డాక్టర్ ఆఫ్ లాస్ అనే పట్టాను ఇచ్చింది. బూర్గుల 1967, సెప్టెంబర్ 14 న గుండె పోటుతో మరణించారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## జిఎస్టీ సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

### జిఎస్టీతో ధరల పెంపును అడ్డుకోవాలన్న శ్రీధర్ బాబు

**హైదరాబాద్,సెప్టెంబర్13:** కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రజలపై జీఎస్టీ భారం మరింత పెరుగుతోంది. పాలు, పెరుగు సహా ప్రతి చిన్న వస్తువుపై జీఎస్టీ పడుతోంది. ఇదే విషయాన్ని సభకు తెలిపిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్.. తెలంగాణ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. ఇంటి యజమానులకు ఉన్న మినహాయింపును కూడా కేంద్రం తొలగించిందని ఆయన తెలిపారు. పార్లమెంటులో మెజార్టీ ఉంది కదా అని, దౌర్జన్యంగా బిల్స్ తీసుకొచ్చి వాటిని రాష్ట్రాలపై బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తోంది. వీటిపై ఆయా మీటింగ్స్‌లోనే టీఆర్ఎస్ ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. టీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ బలవంతంగా ట్యాక్సులు తీసుకోలేదని, ఫ్రెండ్లీగానే ఉంటుందని చెప్పారు. అనంతరం తెలంగాణ గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ సవరణ బిల్లుపై ఓటింగ్ జరిగింది. ఈ ఓటింగ్ తర్వాత బిల్లు పాసైనట్లు స్పీకర్ పోచారం ప్రకటించారు. అయితే ఇప్పటికే జిఎస్టీ వల్ల పేదలపై భారం పడుతోందని, దీనిపై చర్చించి తీర్మానం కేంద్రానికి పంపాలని కాంగ్రెస్ పక్ష సభ్యుడు శ్రీధర్ బాబు తెలిపారు. జిఎస్టీని ఆమోదించినప్పుడే కాంగ్రెస్ వ్యతిరేకించిందని గుర్తు చేశారు.

# పంటవిస్తీర్ణం పెరిగినా అందని రుణాలు

## రుణ లక్ష్యంలో 50శాతం కూడా అందని వైనం

## ప్రైవేట్ రుణాలతో నెట్టుకొస్తున్న రైతాంగం

**నిజామాబాద్,సెప్టెంబరు13:** జిల్లాలో భారీ వర్షాలు పడి పంటల విస్తీర్ణం పెరిగినప్పటికీ రుణ పంపిణీ మాత్రం లక్ష్యాలకు అనుగుణంగా జరగడంలేదు. మే నుంచి సెప్టెంబరు వరకు వానకాలం పంటల రుణాలు ఇవ్వాల్సి ఉన్న ఆగస్టు చివరి నాటికి 50శాతం రుణాలను కూడా పంపిణీ చేయలేదు. జిల్లాలో ఈ వానకాలంలో రూ.2,308 కోట్ల రుణాలు



ఇవ్వాలని బ్యాంకర్ల కమిటీలో నిర్ణయం తీసుకున్నారు. జూన్ నుంచి సెప్టెంబరులోపు వందశాతం పంట రుణాలను రైతులకు అందించాలని బ్యాంకుల వారీగా లక్ష్యాలను నిర్ణయించారు. జిల్లాలో అర్హులైన 2లక్షల 33వేల 377 మంది రైతులకు ఈ పంట రుణాలను పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు ఎన్నిమార్లు సమీక్షించినా వానకాలం పంట రుణాలు మాత్రం రూ.1,162 కోట్లే ఇచ్చారు. లక్ష్యంలో 50శాతం మేరకు పంపిణీ చేశారు. ఈ నెలాఖరులో వానకాలం పంట రుణాల పంపిణీ కాలం ముగుస్తోంది. ఇంకా మూడు వారాలే గడువు ఉన్న ఇప్పటి వరకు మాత్రం ఏ బ్యాంకు కూడా లక్ష్యాలను చేరుకోలేదు. జిల్లాలో ఇప్పటి వరకు లక్షా 8వేల 279 మంది రైతులకు ఈ పంట రుణాలను పంపిణీ చేశారు. సెప్టెంబరు నెలంతా రుణాల పంపిణీ చేసిన 70శాతంలోపే పంట రుణాలు రైతులకు అందే అవకాశం ఉంది. బ్యాంకుల ద్వారా రుణాలు అందకపోవడం వల్ల రైతులు ఇతర మార్గాల్లో పంట రుణాలను తెచ్చుకుని పెట్టుబడి పెడుతున్నారు. ఇకపోతే ఆరుతడి పంటలపై ప్రభుత్వం ఎంతగా ప్రచారం చేస్తున్నా.. రైతులు వరికే మొగ్గు చూపుతున్నారు. వాణిజ్య పంటలు, సేంద్రియ పంటలకు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. దీనికితోడు కోతుల భయంతో ఎక్కువమంది వరినే వేస్తున్నారు.జిల్లాలో అత్యధికంగా ఈ వానకాలంలో వరిసాగువైపు రైతులు మొగ్గుచూపారు. జిల్లాలో వరి సాగు నాలుగు లక్ష 15వేల 440 ఎకరాలకు పైగా సాగును చేశారు. గత సంవత్సరంకంటే సుమారు 23వేల ఎకరాల్లో ఎక్కువ మొత్తంలో ఈ పంటను వేశారు. జిల్లాలో గత సంవత్సరం వానకాలంలో 3లక్షల 93వేల ఎకరాల్లో ఈ పంటను వేశారు. బోధన్ డివిజన్ పరిధిలో జూన్, జూలై నెలలో వరినాట్లు పూర్తిచేశారు. నిజామాబాద్, ఆర్మూర్ డివిజన్ పరిధిలో ఆగస్టు నెలలో ఎక్కువగా ఈ పంటను వేశారు. ఆరుతడి పంటలు ముఖ్యంగా మొక్కజొన్న, సోయా ఎక్కువగా సాగుచేశారు. వర్షాలు ఎక్కువగా ఉండడం వల్ల ఎక్కువ మొత్తంలో ఇతర పంటలను సాగుచేయలేదు. వర్షాలు ఉండడం వల్ల ఈ వానకాలంలో వరిసాగు ఎక్కువగా జరిగినట్లు ఏఈవోలు నిర్వహించిన క్రాప్ బుకింగ్ సర్వేలో బయటపడింది. ఈ వానకాలంలో పసుపు సాగు కూడా 21వేల 754 ఎకరాల్లో చేశారు.జిల్లాలో ఈ వానాకాలంలో సాగు బాగా పెరిగిందని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ తెలిపారు. రైతులకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను శాఖ తరపున చేశామన్నారు. అత్యధికంగా వరిసాగు జిల్లాలో ఈ వానకాలంలో రైతులు చేశారని ఆయన తెలిపారు. నిజాంసాగర్, శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టులు ముందే నిండడంతో ఆయకట్టులో పంటల విస్తీర్ణం భారీగా పెరిగింది. జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు నిండడంతో పంటల సాగు భారీగా పెరిగింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీగా ఈ పంటల విస్తీర్ణం పెరిగింది. ఆరుతడి పంటలకన్నా వరిసాగునే ఎక్కువమంది రైతులు చేశారు. జిల్లాలో పంటల విస్తీర్ణం పెరిగినట్లు ఈ క్రాప్ బుకింగ్ ద్వారా వ్యవసాయ అధికారుల సర్వే ద్వారా ప్రభుత్వానికి నివేదించారు. జిల్లాలో పంటల విస్తీర్ణం భారీగా పెరిగిన రుణాల పంపిణీ మాత్రం అనుకున్నవిధంగా జరగలేదు. ఇప్పటి వరకు 50శాతంలోపే రుణపంపిణీ చేశారు. జూన్ ఆరంభం నుంచే వర్షాలు పడడంతో పంటల విస్తీర్ణం భారీగా పెరిగింది. జూన్, జూలై నెలలో అత్యధికంగా వర్షాలు పడడం, శ్రీరామ్‌సాగర్, నిజాంసాగర్ ప్రాజెక్టులు నిండడం వల్ల భూగర్భ జలాలు భారీగా పెరిగాయి. భారీ వర్షాలతో అన్ని చెరువులు జూలై నెలలోనే నిండడంతో సెప్టెంబరు మొదటి వారం వరకు ఆరుతడి పంటలతో పాటు వరిసాగును ఎక్కువమంది రైతులు చేశారు. ఆరుతడి పంటలకు అవకాశం లేకపోవడంతో రైతులు వరిసాగువైపే మొగ్గుచూపారు. జిల్లాలోని 108 క్లస్టర్‌ల పరిధిలో ఈ సర్వేను నిర్వహించారు. క్లస్టర్‌ల పరిదిలోని గ్రామాల వారీగా సర్వే నెంబర్‌ల ఆధారంగా సర్వే చేయగా మొత్తం 5లక్షల 36వేల 494 ఎకరాల్లో పంటలు సాగుచేసినట్లు నిర్ధారించారు. ఈ వివరాలను ప్రభుత్వానికి పంపించారు. ఈ క్రమంలో దిగుబడి కూడా పది లక్షల మెట్రిక్ టన్నులకు వచ్చే అవకాశం ఉంది. ఈ సంవత్సరం ఎక్కువ మొత్తంలో వరిసాగు కావడం వల్ల జిల్లా యంత్రాంగా నికి సవాల్‌గానే మారనుంది. ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం పెరగడం వల్ల ధాన్యం కొనుగోలు భారీ మొత్తంలో ఏర్పాటు చేస్తే తప్ప కొనే పరిస్థితి లేదు. అక్టోబరు 3వ వారం నుంచి వరికోతలు కొన్ని ప్రాంతాల్లో మొదలయ్యే అవకాశం ఉండడంతో కొనుగోళ్లకు ప్రభుత్వం ఆదేశం ఇవ్వగానే చేపట్టే విధంగా ఈ ఏర్పాట్లను చేస్తున్నారు. గన్నీ బ్యాగులు, వాహనాలు, కూలీలతో పాటు ఇతర ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమయ్యారు.

# టిఆర్ఎస్ అసంతృప్తులపై

# బిజెపి నజర్

## మెల్లగా ఆజ్యం పోస్తున్న కాషాయ నేతలు?

**హైదరాబాద్,సెప్టెంబర్13:** పలు జిల్లాల్లో గులాబీదళం టిఆర్ఎస్‌లోనూ అసంతృప్తి జ్వాలలు కనిపిస్తున్నాయి. పైకి కనిపించనంతగా నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. నిప్పులేనిదే పొగరాదన్న రీతిలో సాగుతోంది. దీనికితోడు ఇక్కడా బిజెపి చాపకిందనీరులా మెల్లగా ఆజ్యం పోస్తోంది. అసంతృప్త నేతలను బుజ్జగిస్తోంది. ఈటెల రాజేందర్ ఈ విషయంలో గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

టీఆర్ఎస్‌లో మంత్రులు, మాజీమంత్రులు అసంతృప్తి రాగం వినిపిస్తున్న క్రమంలో జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గత ఎన్నికల్లో ఎంపిగా పోటీచేసి ఓడిపోయిన జి.నగేశ్ కూడా క్రియాశీలక రాజకీయాల్లో ఎక్కడా కనిపించడం లేదు. కేసీఆర్ గత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన జోగు రామన్న.. మంత్రిపదవి కోల్పోయాక పెద్దగా చురుకుగా ఉండడం లేదు. తొలిదశలో ఉమ్మడి ఆదిలాబాద్ నుంచి నిర్మల్ ఎమ్మెల్యే ఇంద్రకరణ్‌రెడ్డికి మాత్రమే చాన్స్ దక్కింది. ఆదిలాబాద్ జిల్లాలో నెలకొన్న పరిణామాలపై పార్టీ వర్గాలు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నాయి. ఇటీవల బాల్క సుమన్ ముఖ్య అనుచరుడు పార్టీని వీడారు. అలాగే ఢిల్లీలో మాజీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ ఎస్. వేణుగోపాలా చారి కూడా సైలెంట్‌గాను ఉన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై బిజెపి వర్గాలు కన్నేసినట్లు సమాచారం. పదవులు లేకుండా,ప్రాధాన్యం లేకుండా ఉన్న నేతలపై బిజెపి నేతలు దృష్టి సారించారని సమాచారం. ఇకపోతే ఖమ్మం జిల్లాలో తుమ్మల నాగేశ్వరరావు,పాలమూరులో జూపల్లి కృష్ణారావు తదితరులు అసంతృప్తితో ఉన్నారు. మునుగోడులో టిక్కెట్ కోసం మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్ గట్టిగానే పట్టుబడుతున్నారు. బిసిలకు టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో మాజీ ఎంపి సీతారాం నాయక్ కూడా పదవి దక్కకపోవడంలో అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. పదవులు దక్కక పోవడంపై పలువురు నేతలు అసంతృప్తితో ఉన్నట్టుగా వార్తలు వెలువడ్డాయి. ఈటెల గులాబీ ఓనర్లం అన్న చందానికి బటయకు పంపారు. గులాబీ కోటలో ముళ్లు గుచ్చుకుంటున్నాయి. కొందరు మెల్లగా స్వరం పెంచుతున్నారు. బిజెపి గాలం వేస్తోందన్న భయాలు ఉన్నాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి జ్వాలలు ఎప్పుడైనా దహించే ప్రమాదం లేకపోలేదు. రాజకీయాల్లో ఎల్లకాలం ఒకేలా ఉంటారని అనుకోవ దానికి లేదని అంటున్నారు. మొత్తంగా ఈ పరిస్థితిని బిజెపి జాగ్రత్తగా గమనిస్తోంది.ఈ నేపథ్యంలోనే పలువురు



టీఆర్ఎస్ సీనియర్ నేతలు పార్టీని వీడతారని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతుంది. దీంతో కొందరు నేతలు మీడియాకు ముందుకు వచ్చి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. మాజీ మంత్రి జూపల్లి కృష్ణా రావు కూడా పార్టీ వీడుతారంటూ ప్రచారం జరిగింది. సోషల్ మీడి యాలో వస్తున్న పుకార్లను నమ్మ వద్దని కోరారు. అలాగే మాజీ మంత్రి రాజయ్య కూడా కడియం శ్రీహరి లక్ష్యంగా తన అసంతృప్తిని వెళ్ల గక్కుతున్నారు. ఇప్పటికే బాహాటంగా విమర్శలు చేశారు. మొత్తంగా గులాబీకోటలో ఏదో జరుగుతుం దన్న ప్రచారం మాత్రం ఊపందు కుంది. అప్పట్లో నిజామాబాద్ జిల్లా బోధన్ టీఆర్ఎస్ ఎమ్మెల్యే షకీల్ మహ్మద్ బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్‌ను కలవడం రాజకీయంగా కలకలం రేపింది. ఇప్పటివరకు ఇతర పార్టీల ఎమ్మెల్యేలు టీఆర్ఎస్‌లో చేరడమే తప్ప..టీఆర్ఎస్ ఎమ్మెల్యే మరో పార్టీవైపు చూడటం జరగ లేదు. అయితే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పనిచేయడంతో పాటు పార్టీకి నమ్మిన బంటుగా ఉన్న పలువురు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నది నిజం. ప్రధానంగా నిజాం షుగర్స్ విషయంలో షకీల్ విమర్శలు ఎదుర్కొంటున్నారు. పార్టీ కోసం ఎంతచేసినా పక్కన పెడుతున్నారని ఆయన అనుచరులు వాపోతున్నారు. మొత్తంగా ఇప్పుడు అసంతృప్త నేతల వ్యవహారం జిల్లాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని అంటున్నారు. బిజెపి నేతలు మాత్రం కాచుకుని కూర్చున్నారు.

# అగ్నిప్రమాద మృతులకు సర్కార్ బాసట

## కుటుంబాలకి మూడు లక్షల ఎక్స్ గ్రేషియా

## హోం మంత్రి మహమూద్ అలీ ప్రకటన

**హైదరాబాద్,సెప్టెంబర్13:** అగ్నిప్రమాద మృతుల కుటుంబాలకి మూడు లక్షల ఎక్స్ గ్రేషియా అందివ్వనున్నట్లు హోం మంత్రి మహమూద్ అలీ ప్రకటించారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమ్మద్ మహమూద్ అలీ సికింద్రాబాద్ లోని అగ్నిప్రమాద సంఘటన స్థలాన్ని మంగళవారం నాడు అగ్నిమాపక డిజి సంజయ్ జైన్, హైదరాబాద్ నార్త్ జోన్ డి.సి.పి. చందన దీప్తి మరియు ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రమాద సంఘటనలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒక్కొక్కరికీ మూడు లక్షల రూపాయలను ఎక్స్ గ్రేషియ అందజేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని తెలిపారు. సంఘటనా స్థలంలో లాడ్జింగ్ ఉన్నందువల్ల వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారని తెలియజేశారు. చనిపోయిన వారిలో, ఢిల్లీ వాస్తవ్యులు రాజీవ్ మాలిక్, సందీప్ మాలిక్, వీరేంద్ర కుమార్, ఒడిశా రాష్ట్ర బాలాసోర్ వాస్తవ్యులు మిథాలి మహాపాత్ర, కటక్ వాస్తవ్యులు చందన్ జేతి, ఆంధ్ర ప్రదేశ్ విజయవాడ వాస్తవ్యులు అల్లాడి హరీష్, చెన్నై నుండి సీతరామన్, యెన్. బాలాజీలు గా గుర్తించడం జరిగిందని తెలిపారు. అగ్నిప్రమాదం జరిగిన తర్వాత దట్టమైన పొగ వ్యాపించడంతో వీరు ప్రాణాలు కోల్పోయారని ప్రాథమికంగా తెలిసిందన్నారు. ఇది చాలా బాధాకరమని అన్నారు. ఈ సంఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందిస్తామని తెలిపారు. వారిలో కొద్దిమంది యశోద ఆసుపత్రి లో, మరి కొద్దిమంది గాంధీ ఆసుపత్రి లోనూ చికిత్స పొందుతున్నారని తెలిపారు. సంఘటనపై పోలీస్ శాఖ మరియు అగ్నిమాపక శాఖలు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించాయని, అన్ని కోణాలలో పూర్తిస్థాయి



దర్యాప్తు చేయాలని ఆదేశించామని. దర్యాప్తు పూర్తి అయిన తరువాత మరిన్ని వివరాలు తెలిసి ఆస్కారం ఉందని అభిప్రాయపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి, ప్రమాదానికి బాధ్యులైన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హోం మంత్రి అన్నారు.

# యూనివర్సిటీల ఉమ్మడి నియామక బోర్డు

## శాసనభలో మొత్తం 8 బిల్లులకు ఆమోదం

**హైదరాబాద్,సెప్టెంబర్13:** విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బోర్డు బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.కొత్త ప్రైవేట్ వర్సిటీల్లో తెలంగాణ విద్యార్థులకు 25 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నారు. తెలంగాణ శాసన సభ మంగళవారం సభలో ఎనిమిది బిల్లులను ఆమోదించింది. మోటార్ వెహికల్ పన్నుల చట్ట సవరణ బిల్లు, విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బోర్డు బిల్లు, ప్రైవేట్ విశ్వవిద్యాల యాల చట్ట సవరణ బిల్లు, జీహెచ్ఎంసీ, పురపాలక చట్ట సవరణ బిల్లు, జీఎస్టీ చట్ట సవరణ బిల్లు, ప్రైవేట్ విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, అజమాబాద్ పారిశ్రామిక చట్ట సవరణ బిల్లు, తెలంగాణ పబ్లిక్ ఎంప్లాయి మెంట్ సూపరెన్యుయేషన్ సవరణ బిల్లులను మంత్రులు సభలో ప్రవేశపెట్టగా.. శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ప్రైవేట్ విశ్వ విద్యాలయాల చట్ట సవరణకు శాసనసభ ఆమోదం తెలుపగా.. కావేరి, గురునానక్, శ్రీనిధి, ఎంఎన్ఆర్, నిక్‌మార్ వర్సిటీలకు అను మతి లభించినట్లయ్యింది. కొత్త ప్రైవేట్ వర్సిటీల్లో తెలంగాణ విద్యార్థులకు 25 శాతం రిజర్వేషన్లు అమలు చేయనున్నారు. విశ్వవిద్యాల యాల ఉమ్మడి నియామక బోర్డు బిల్లుకు శాసనసభ ఆమోదం తెలుపగా.. 12 వర్సిటీలకు ఉమ్మడి నియామక బోర్డు ఏర్పాటు చాలా మంచి నిర్ణయమని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. నియామకాల తర్వాత కూడా కోర్టు కేసులు వస్తున్నాయని, కోర్టు తీర్పుల వల్ల కొన్ని వర్సిటీల్లో ఉద్యోగులను తొలగించాల్సి వచ్చిం దన్నారు. యూజీసీ నిబంధనల మేరకే ఉమ్మడి నియామకను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి నియామక బోర్డు చైర్మన్‌గా.. ఉన్నత విద్యామండలి చైర్మన్ ఉంటారని, వీసీలే కమిటీ చైర్మన్లుగా ఉంటారన్నారు. వర్సిటీల్లో 3వేలకుపైగా పోస్టులు భర్తీ చేసుకున్నామని, ఇక్కడి వర్సిటీల్లో దేశంలో ఎక్కడా లేని పే స్కేల్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మోటార్ వెహికల్ పన్నుల చట్ట సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ మాట్లాడుతూ.. వాహనాల విక్రయంలో ప్రభుత్వానికి పన్నులు సరిగా వస్తాయన్నారు. పన్నులు ఎగ్గొట్టకుండా ఉండేందుకే సవరణ బిల్లు అని తెలిపారు. డీలర్ల రాయితీ నిలువరించేందుకే పన్నుల చట్ట సవరణ బిల్లు అని, లారీల అంతర్రాష్ట్ర రాష్ట్ర పన్నులపై ఏపీ అధికారులతో మాట్లాడుతున్నామన్నారు. గ్రీన్ ట్యాక్స్ అనేది కేంద్రప్రభుత్వం తెచ్చిందని సభకు తెలిపారు. ఈ చట్ట సవరణ వల్ల వినియోగదారులకు పెద్దగా ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు.

# బిజెపి ఎమ్మెల్యే ఈటెల సస్పెన్షన్

**స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణ**

**క్షమాపణలు చెప్పాలని అధికార టిఆర్ఎస్ డిమాండ్**

**తప్పుగా మాట్లాడలేదన్న ఈటెల...**

**సస్పెన్షన్ తీర్మానాన్ని అమలు చేసి బయటకు పంపిన స్పీకర్**

**హైదరాబాద్,సెప్టెంబర్13:** బీజేపీ సభ్యుడు ఈటల రాజేందర్‌ను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారు. అసెంబ్లీ నుంచి ఈటల రాజేందర్‌ను సస్పెండ్ చేస్తూ.. అసెంబ్లీ వ్యవహారాల మంత్రి ప్రశాంత్ రెడ్డి.. తీర్మానాన్ని ప్రవేశపెట్టగా.. దాన్ని అసెంబ్లీ కూడా ఆమోదించింది. స్పీకర్‌ను ఉద్దేశించి మీడియా పాయింట్‌లో ఈటల రాజేందర్ కొన్ని వ్యాఖ్యలు చేశారు. దానిపై తీవ్ర అభ్యంతరాలు వచ్చాయి. ఆ వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని సభలోనే ప్రభుత్వం వైపు నుంచి సూచనలు చేశారు. అయినా ఆయన వెనక్కి తగ్గకపోవడంతో ఈ సెషన్ మొత్తానికి ఈటెలను సస్పెండ్ చేస్తూ మంత్రి ప్రశాంత్‌రెడ్డి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దాన్ని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఆమోదించారు. మార్చిలో బడ్జెట్ సెషన్‌లో ఆర్థిక మంత్రి ప్రసంగానికి అడ్డు తగిలినందుకు సభ నుంచి సస్పెండ్ చేశారు. ఈసారి స్పీకర్ పోచారంపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు సభ నుంచి బహిష్కరించారు. ఈ సెషన్ మొత్తానికి సస్పెండ్ చేశారు. ఈటెల రాజేందర్‌ను సభ నుంచి సస్పెండ్ చేస్తూ శాసనసభ వ్యవహారాల మంత్రి ప్రశాంత్ రెడ్డి తీర్మానం పెట్టారు. దీన్ని సభ ఆమోదించింది. 3వ రోజు మంగళవారం సభ ప్రారంభం అవుతూనే ఈటల అంశాన్ని అధికార పార్టీ సభ్యులు ప్రస్తావించారు . అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పి చర్చలో పాల్గొనాలని మంత్రి ప్రశాంత్‌రెడ్డి సూచించారు. సీనియర్ సభ్యుడైన ఈటల.. తీరు సరిగా లేదని అన్నారు. ఐతే.. తనను సస్పెన్షన్ చేయాలనే నిర్ణయాన్ని ఈటల తప్పుపట్టారు. సభలో తను మాట్లాడ నివ్వకుండా చేసేందుకే ఇలా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ వాదోపవాదాల మధ్యే సభలో తీర్మానం పెట్టడం.. సస్పెన్షన్‌ను స్పీకర్ ఆమోదించడం జరిగిపోయాయి. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత నెలకొంది. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డిని మరమనిషి అంటూ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ క్రమంలో సభ నుంచి బయటకు వచ్చిన ఈటలకు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. వెంటనే ఈటలను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా అరెస్ట్‌పై ఈటల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పోలీస్ వాహనంలో ఎక్కేందుకు ఈటల వ్యతిరేకించగా... బలవంతంగా ఆయనను పోలీస్ వాహనంలో తరలించారు. తన సొంత వాహనంలో బయటకు వెళతానని బీజేపీ ఎమ్మెల్యే చెప్పినప్పటికీ పోలీసులు వినిపించుకోలేదు. ఈ క్రమంలో అసెంబ్లీ వద్ద కాసేపు ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. శాసనసభ నుంచి ఈటల రాజేందర్‌ను పోలీసులు శామీర్‌పేట్‌లోని ఆయన నివాసానికి తరలించారు. ఉదయం సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ పై ఈటల వ్యాఖ్యలను నిరసిస్తూ అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలను ఈటల వెంటనే వెనక్కి తీసుకోవాలని, క్షమాపణ చెప్పాల్సిందే అని టీఆర్ఎస్ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. స్పీకర్‌పై ఈటల అనుచిత వ్యాఖ్యలు చేశారని మంత్రి ప్రశాంత్ రెడ్డి అన్నారు. చర్చ కన్నా రచ్చ చేసేందుకే వస్తున్నారని మండిపడ్డారు. ఈటల వెంటనే స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దీనిపై ఈటల మాట్లాడుతూ... 12ఏళ్లుగా సభలో ఉన్నాను... సభా మర్యాదలు నాకు తెలుసు. సభ నుంచి తనను బయటకు పంపాలని చూస్తున్నారా...మీ ఉద్దేశం ఏంటని అంటూ ప్రశ్నించారు.



### అసెంబ్లీ వద్ద స్వల్ప ఉద్రిక్తత

తెలంగాణ అసెంబ్లీ వద్ద పోలీసులు ప్రవర్తించిన తీరుపై బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బానిసలా వ్యవహరించవద్దంటూ పోలీసులపై మండిపడ్డారు. మీ నాశనానికే ఇదంతా చేస్తున్నారు. సంవత్సర కాలంగా కుట్ర చేస్తున్నారు. గెలిచినప్పటి నుండి ఇప్పటి వరకు అసెంబ్లీకి హాజరుకాకుండా చేస్తున్నారు. గొంతు నొక్కుతున్నారు. గద్దె దించే వరకు విశ్రమించను. మీ తాటాకు చప్పుళ్లకు భయపడనని అంటూ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. కాగా... తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వెంటనే ఈటల రాజేందర్‌పై అధికారపార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు విరుచుకుపడ్డారు. మరమనిషి అంటూ చేసిన వ్యాఖ్యలను ఈటల వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరమనిషి అంటూ చేసిన వ్యాఖ్యలపై ఈటలను సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి (ఖనీఇఠజీసజీప బసతినితిలజీబ సుటటా) ప్రకటించారు. అనంతరం బయటకు వచ్చిన ఈటలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో పోలీసులకు, ఈటలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసు వాహనం ఎక్కేందుకు నిరాకరించిన ఈటలను బలవంతంగా ఎక్కించి శామీర్‌పేటలోని ఆయన నివాసంలో విడిచిపెట్టారు. ఈటల అరెస్ట్ సమయంలో అసెంబ్లీ వద్ద తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది.

# రాష్ట్రంలో పటిష్టంగా వైద్య సేవలు

## పలు పట్టణాల్లో డయాలిసిస్ కేంద్రాలు

## ప్రతి జిల్లా మెడికల్ కాలేజీల్లో 17 ఏర్పాటు

## అసెంబ్లీలో బిల్లుపై చర్చలో మంత్రి హరీష్ వెల్లడి

**హైదరాబాద్,సెప్టెంబర్13:** తెలంగాణ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ సూపరెన్యుయేషన్ సవరణ బిల్లుకు శాసన సభ మంగళవారం ఆమోదం తెలిపింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు సభలో బిల్లును ప్రవేశపెట్టగా.. సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైద్య విద్యలో పని చేస్తున్న ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల వయోపరమితి 65 సంవత్సరాలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదన్నారు. సభలో చట్టం కూడా చేసుకున్నామని గుర్తు చేశారు. ప్రొఫెసర్లలో నుంచి కొంతమందిని టీచింగ్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా, కొంత మందిని మెడికల్ ప్రిన్సిపాల్స్‌గా, కొంత మంది ప్రొఫెసర్లే అడిషనల్ డైరెక్టర్ ఎడ్యూకేషన్‌గా, డైరెక్టరేట్ మెడికల్ ఎడ్యుకేషన్‌గా నియమించుకుంటామన్నారు. గతంలో బిల్లు పాస్ చేసుకున్న సమయంలో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వరకే వయోపరమితి బిల్లును పాస్ అయ్యిందని, కానీ రోజు ప్రిన్సిపాల్స్, సూపరింటెండెంట్లు, అడిషన్ డీఎంఈ, డీఎంఈలకు వయోపరమితికి సంబంధించి ఆ బిల్లులో పొందుపరుచలేదన్నారు. వారందరికీ 65 సంవత్సరాల వయోపరమితి వర్తింపచేస్తూ సవరణను ప్రతిపాదించి నట్లు చెప్పారు. తెలంగాణ ఏర్పాటం ఏర్పాటైన నాడు ఐదు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఉంటే ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ ప్రతి జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని 33 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేయాలని విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. అందులో ఇప్పటికే 17 మెడికల్ కాలేజీలు ఈ విద్యా సంవత్సరం పని చేస్తాయని, విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు ఇస్తున్నట్లు తెలిపారు. మరో 9 మెడికల్ కాలేజీ వచ్చే విద్యా సంవత్సరానికి ప్రారంభించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ బిల్లుతో 49 మందికి ప్రయోజనం చేకూరనున్నదన్నారు. సవరణల బిల్లుపై చర్చ సందర్భంగా మంథని, దుబ్బాక ఎమ్మెల్యేలు శ్రీధర్ బాబు, రఘునందన్‌రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రల్లో డాకర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, రిక్రూట్‌మెంట్ చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు స్పందిస్తూ.. ప్రభుత్వం వచ్చాక వైద్యారోగ్యశాఖలో వేలాది మంది డాక్టర్లు, స్టాఫ్‌నర్సుల నియామక పక్రియ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. మరో వెయ్యి మంది డాక్టర్ల నియామక పక్రియ చివరి దశలో ఉన్నదని తెలిపారు. ఇంటర్వ్యూలు కూడా ప్రారంభమయ్యాయని? ఈ నెలాఖరు, అక్టోబర్ మొదటి వారంలో దసరా కానుగా కొత్త డాక్టర్లకు వైద్యారోగ్యశాఖలో ఉత్తర్వులు ఇవ్వబోతున్నామని ప్రకటించారు. ఇతర యూనివర్సిటీల్లో కూడా ఇప్పటికే కాంటాక్టు బేసిక్‌పై ప్రభుత్వం నియమించిందని, 800 మంది ఎస్ఆర్‌లను కౌన్సెలింగ్ ద్వారా



జిల్లాల్లో నియామకం చేపట్టామన్నారు. రాష్ట్రంలో 103 డయాలసిస్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో డయాలసిస్ సెంటర్ లేదన్నారు. రాష్ట్రంలోని శాసనసభ నియోజకవర్గ కేంద్రంలో డయాలసిస్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఉచితంగా సింగిల్ యూజ్ ఫిల్టర్ విధానంలో పేదలకు వైద్యం అందిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని స్పష్టం చేశారు. దుబ్బాకలో నవజాత శిశువులకు మెరుగైన అందించేందుకు, మరణాలను తగ్గించేందుకు న్యూబార్న్ స్టెబిలైజేషన్ యూనిట్‌ను ఏర్పాటు చేశామన్నారు. దుబ్బాకలో బస్తీ దవాఖాన కావాలని కోరితే మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. దుబ్బాక ఆసుపత్రిని అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలను ప్రజలు వినియోగించుకునేలా చొరవ చూపాలని ఎమ్మెల్యే రఘునందర్‌రావుకు మంత్రి సూచించారు.

# చిందు కులస్తులకు దళితబంధు అమలు చేయాలి

**తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మధు**

**జగిత్యాల సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** మాదిగ కులస్తుల సంరక్షణలో బతుకుతున్న ఎస్సి ఉపకులమైన చిందు మాదిగ కులస్తులకు దళితబంధు పతకంలో తొలి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి జగిత్యాల



జిల్లా అధ్యక్షులు గడ్డం మధు కోరారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో నిరసన చేపట్టిన అనంతరం మధు మాట్లాడుతూ చిందు, మాష్ట్రీ, దక్కలి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాయిల్ల లక్ష్మి నర్సయ్య పిలుపు మేరకు నిరసన చేపట్టామన్నారు. మాదిగ కులస్తుల పోషణతో చిందు మాదిగల జీవితాలు నడుస్తున్నా యన్నారు. స్వాతంత్ర్యానంతరం చిందు కులస్తులకు విద్యా, ఉద్యోగ, ఉపాధి పరంగా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఆనాటి ఉంచి యక్షగాన కళను ప్రదర్శిస్తూ జీవనం సాగిస్తున్నామని నేటి బంగారు తెలంగాణలోను పంచన బాటుకు మారడం లేదన్నారు. దళితుల ప్రయోజనానికై ప్రవేశపెట్టిన దళితబంధు పథకంలో చిందు మాదిగ కులస్తులకు తొలి ప్రాధాన్యత ఇచ్చి మా బతుకులను మార్చాలని జిల్లా అధ్యక్షులు గడ్డం మధు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. ఆయన వెంట రాయిల్ల రాజయ్య, గడ్డం అంజయ్య, గడ్డం మురళి, రమేష్, జనార్దన్, లింగయ్యలు ఉన్నారు.

# మండల వ్యాప్తంగా ముగిసిన గణేష్ నిమజ్జనాలు

**చిగురుమామిడి సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** మండల వ్యాప్తంగా ముగిసిన గణేష్ నిమజ్జనంలు మరియు ఇందుర్తి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘంలో సోమవారం జరిగిన గణనాథుడి నిమజ్జనం కి అందరి సహకారం తో



విజయవంతంగా పూర్తి అయ్యింది దీనికి సహకరించిన స్నేహితులకు, సన్నిహితులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో అందరికీ కుర్తా (లాల్చీ) లు స్పాన్సర్ కొంకటి అఖిల్ చేశారు. అనంతరం కనుల పండుగ గా ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరుపుకున్నారు వరుణుడు గణపతి నిమజ్జనోత్సవాలను గత మూడు రోజులుగా వరుణుడు అడ్డుకుంటున్నాడు. వినాయక చవితి మొదలుకొని 9 రోజుల పాటు భానుడు భగభగలాడగా, నిమజ్జనోత్సవాల సందర్భంగా వరుణుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు గణపతి నిమజ్జనోత్సవాలకు తీవ్ర ఆటంకం కలిగిస్తుండగా భక్తులు గణపతి శోభాయాత్రలను మధ్యలోనే నిలిపివేశారు మరి కొందరు భక్తులు మాత్రం వర్షంలోనే నిమజ్జనోత్సవాలు కొనసాగిచారు.. అంబేద్కర్ యువజన సంఘం ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో మహిళలు కోలాటల నడుమ భక్తిశ్రద్ధలతో ఘనంగా గణేష్ నిమజ్జనం జరిగింది. మహిళలు యువకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అంగారక సందర్భంగా ఈశాన్య గణపతికి పూజలు

**ధర్మపురి సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్రంలో శ్రీలక్ష్మీ నరసింహ



స్వామి దేవస్థాన అనుబంధ దేవాలయమైన శ్రీరామ లింగేశ్వర ఆలయ సంబంధిత ఈశాన్య గణపతికి మంగళవారం "అంగారక సంకటహర చతుర్థి" సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం కార్యనిర్వహ ణాధికారి సంకటాల శ్రీనివాస్, రెనవేషన్ కమిటి అధ్యక్షులు ఇందారపు రామయ్య, సభ్యులు గునిశెట్టి రవీందర్, చుక్క రవి, పల్లెర్ల సురేందర్, వేముల నరేష్, వీరవేణి కొమురయ్య, స్థంభం కాడి మహేష్, అక్కనపల్లి సురేందర్ పర్యవేక్షణలో వేదపండితులు పాలెపు ప్రవీణ్ శర్మ, ముత్యాల శర్మ స్థానిక వేదపండితులు మధు రామశర్మ , అర్చకులు బొజ్జ సంతోష్ కుమార్, బొజ్జ రాజగోపాల్ గణపతికి గణపతి ఉపనిషత్తులతో అభిషేకం, హారతి, మంత్రపుష్పం, కార్యక్రమంలు నిర్వహించగా అధిక సంఖ్యాకులైన భక్తులు పాల్గొన్నారు.



**జనగామ జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జిల్లెల్ల గణేష్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అభినాష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జనగామ మండల కన్వీనర్ లుగా న్యాలపోగుల యాదగిరి, కడింగుల భాస్కర్ కో కన్వినర్లుగా నియామకం. పాల్గొన్న జిల్లా సలహాదారులు ప్రభాకర్, లక్ష్మినారాయణ, నాయకులు రాములు బాలరాజు, వెంకటేష్.**

# రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

- పోలీసు శాఖ అమలు చేస్తున్న 17 రకాల వర్తికల్స్ సమర్థవంతంగా అమలయ్యేలా చూడాలి.
- కోర్టు తీర్పులలో శిక్షల శాతం పెరిగేలా కృషి చేసిన పీపి లను అభినందించిన ఎస్.పి.
- జిల్లా ఎస్పీ సింధు శర్మ

**జగిత్యాల సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్ధవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్ సూచించారు. మంగళ వారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.... పెండింగ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకొన్న ప్రత్యేక చోరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారని అన్నారు. పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. అవసమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. యస్సి/ ఎస్టీ కేస్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన 17 ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుం టూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచిం చారు.

**రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి.**

జిల్లా నందు రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ఏవిధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదాలు తగ్గుతాయో అధికారులతో చర్చించారు.. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాలు వేగాన్ని నియంత్రించడానికి రోడ్ల పై భారీ కేడ్స్ ను పెట్టాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు, వాహన తనిఖీలు నిర్వహించాలని డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయాలని అన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే ప్రాంతాల పై నిఘా ఉంచాలని వారి పై కేస్ లు నమోదు చేయాలని అన్నారు. వాహన తనిఖీలు నిర్వహించినప్పుడు ఏ వాహనం పైన మూడు చాలన్స్ పెండింగ్ లో ఉన్నట్లయితే సదరు వాహనాన్ని సీజ్ చేయాలన్నారు. కోర్టులో వివిధ కేసుల్లో నేరస్తులకు శిక్ష శాతం పెరిగే విధంగా కృషి చేసిన పిపి లు డి. శ్రీవాణి, బాల త్రిపుర సుందరి, యస్. మురళి తదితరులను ఎస్పీ శాలువాతో సత్కరించి అభినందించారు. ఫంక్షనల్ వర్టికల్స్ ఉత్తమ ప్రతిభను కనబరిచిన అదికారులకు మరియు సిబ్బందికి రివార్డ్ లు: ఈ సందర్బంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన,



తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ చేపట్టిన 17 ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ ఉత్తమ ప్రతిభను కనబరిచిన 16 మ%శీ% ది అదికారులకు మరియు సిబ్బందికి యస్.పి. ప్రశంసా పత్రం అందజేశారు. అదేవిదంగా రోడ్డు ప్రమాదాలలు సంభవించినప్పుడు ఫస్ట్ రెస్పాండింగ్ గా ఉండేందుకు జిల్లాలోని పదిమంది కానిస్టేబుల్ లకు హైదరాబాదులోని జీవీకే ఎమర్జెన్సీ మేనేజ్మెంట్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ వారి సహకారంతో చీఫ్ ఆఫీసులో నిర్వహించిన ప్రాథమిక చికిత్స ట్రైనింగ్ నందు పాల్గొన్న పదిమంది కానిస్టేబుళ్ల కు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సమావేశంలో డీఎస్పీలు ప్రకాష్, రవీంద్ర రెడ్డి, యస్.బి. ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ సరిలాల్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావు, మరియు సి.ఐ లు రమణమూర్తి, శ్రీను, కోటేశ్వర్, కృష్ణకుమార్, మరియు ఎస్.ఐ. లు డిసిఆర్బి, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికులకు ద్విచక్ర వాహనం ఇవ్వాలి


**జనగామ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కలుగీత కార్మికుడికి మోటార్ సైకిల్ ద్విచక్ర వాహనము ఇవ్వాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. రఘునాథ్ పల్లి మండల కేంద్రంలోని కల్లు గీత కార్మిక సంఘం రఘునాథ్ పల్లి మండల ప్రథమ మహాసభ బుర్ర లక్ష్మీనారాయణ బాల్నే రాజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి. వెంకట మల్లయ్య మాట్లాడుతూ.... రాష్ట్రంలో కల్లు గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వము అధిక నిధులు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి పాటుపడాలని, పెండింగ్లో ఉన్న ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని చెప్పారు. యాదగిరిగుట్ట పట్టణంలో అక్టోబర్ 19, 20 తేదీలలో జరుగు రాష్ట్ర మూడవ మహాసభలోగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం వారి సమస్యలను చర్చించి వాటిపై భవిష్యత్తు లో జరిగే భవిష్యత్ ఆందోళన కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు.



రఘునాథ్ పల్లి కల్లుగీత కార్మిక సంఘం నూతన మండల కమిటి గౌరవ అధ్యక్షులు బాల్నే రాజయ్య, అధ్యక్షులుగా బుర్ర లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కుర్ర రాజు గౌడ్, కార్యదర్శిగా కన్న రాజు, ఉపాధ్యక్షులుగా బండమీద ఎంకన్న, బూరుగు బిక్షపతి, బత్తిని బిక్షపతి, మల్కాపురం వేములయ్య, మల్కాపురం శ్రీకాంత్, పెద్దగోని మల్లికార్జున్, నూనె ముంతల ఆంజనేయులు, బాల్నే బిక్షపతి,రంగు నరసయ్య సహాయ కార్యదర్శులుగా బీసు సోమయ్య పెద్దగోని శ్రీనివాస్, గుట్టపర్తి మధుసూదన్, తాళ్ల పెల్లి భాస్కర్, కోశాధికారి కుర్ర పాపయ్య, ఇల్లందుల బుచ్చయ్య, కుర్ర పరశురాములు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్కు ఘన నివాళి

**చిగురుమామిడి సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** బీజేపీ మండల అధ్యక్షులు దుద్దేల లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలో సర్దార్ వల్లభయ్ పటేల్ కు చిత్రపటానికి పులమలతో ఘన నివాళులు అనంతరం మాట్లాడుతూ.... భారత దేశానికి స్వాతంత్ర్యం 1947 ఆగస్టు 15 రోజున వస్తే నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానికి స్వాతంత్ర్యం రాకుండా అడ్డుకున్న నిజాం అడగడలు అంత ఇంత కాదు. నిజాం ప్రత్యేక సైన్యం రజాకార్ల తో ప్రత్యేకంగా హిందు సమాజం పై దాడులు నిర్వహిస్తూ, మహిళలను చిత్ర హింసలు పెడుతూ మహిళలతో నగ్నంగా బతుకమ్మ లు ఆడించడమే కాకుండా ఎన్నో అత్యాచారం చేయించాడు. తెలంగాణ సమాజం నిజాం కు వ్యతిరేకంగా ఎన్ని పోరాటాలు చేసిన రజాకార్ల ఆగాడాలు ఆగడం లేదు కాబట్టి అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానం పై ప్రత్యేక దృష్టి పెట్టి భారత సైన్యం తో ప్రత్యేక బలగాల నేతృత్వంలో సెప్టెంబర్ 13 రోజున ఆపరేషన్ పోలో (పోలీస్ చర్య) ప్రారంభించిన తర్వాత ఇక నా ఆటలు చెల్లవని గుర్తించి కేంద్ర హోంమంత్రి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ ముందర లొంగిపోయిన నిజాం హైదరాబాద్ (తెలంగాణ) సంస్థానాన్ని భారత దేశంలో 1948 సెప్టెంబర్ 17 రోజున విలీనం చేయడం జరిగింది. ఈ నెల సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణా లో అధికారికంగా నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి అట్టి కార్యక్రమంలో పెద్దఎత్తున పార్టీ ఇచ్చే ప్రోగ్రామ్స్ ను విజవంతం చేయాలని ఈ సందర్భంగా లక్ష్మీ నారాయణ కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. అనంతరం అక్రమంగా అరెస్ట్ చేసిన చిగురుమామిడి మండల విఆర్ఏ లకు మండల బీజేపీ పార్టీ పక్షాన






సంఘీభావం తెలియసి మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి పైడిపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బోయిని వంశీకృష్ణ, కంది శంకర్, బుదార్తి మహేందర్, మండల కార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ బోయిని ప్రశాంత్, బీజేపీ నాయకులు పొన్నం శ్రీనివాస్, పెండ్యాల రాజేందర్, బూత్ అధ్యక్షులు కర్ణకర్, వెంకటేష్, అజయ్, పాండవుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**2022 సెప్టెంబర్ 14,15,16 తేదీలలో ఉద్యమాలకు పురుడు పోసిన కరీంనగర్ జిల్లాలో మొట్ట మొదటిసారిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర 4వ మహాసభలకు జనగామ జిల్లా నుండి మొత్తం 17 మంది ప్రతినిధులు హాజరవుతారని జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం తెలిపారు. పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు సందీప్, నాయకులు తరుణ్, యాకు వెంకన్న, రవళి, రజినీ, తేజస్వి, సహన శ్రీ, మహేంద్ర, అఖిల్.**



# కోర్టుకు హాజరైన విద్యార్థి ఉద్యమ నాయకులు


**జనగామ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** విద్యార్థి సమస్యలు పరిష్కారం చూపాలని నిరంతరం పోరాడుతున్న విద్యార్థి సంఘాల నేతలపై అక్రమ కేసుల్లో



ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం, టిజివిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్టల సురేష్, నాయకులు కౌశిక్ అజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎలాంటి పాఠాలు చెప్పకుండా పరీక్షలు పెట్టి సగానికి పైగా విద్యార్థులను ఫెయిల్ చేశారని, శాంతి యుతంగా నిరసన చేపడితే రాష్ట్ర ప్రభుత్వ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం ఎలా నిర్వహిస్తారని, జనగామ ఎమ్మెల్యే అప్పటి సిఐ కక్ష్య పూరితంగా అక్రమ కేసులు నమోదు చేశారని అన్నారు.ఎన్ని కేసులు పెట్టాలని ప్రయత్నం చేసిన ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఎన్ని నిర్భంధాలు పెట్టిన ప్రతి క్షణం విద్యార్థి సమస్యల కోసం పోరాటం చేస్తామని అన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్కు ఘన నివాళులు

**జనగామ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ జనగామ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఆర్.టి.సి. చౌరస్తాలో నిజాం పాలన నుండి తెలంగాణా



విమోచనకై పోలీస్ చర్య ప్రారంభించిన రోజు సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కౌన్సిలర్ హరిశ్చంద్ర గుప్త పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా నిజాం ప్రభుత్వం ఈ దేశంలో కలవకుండా ప్రత్యేక దేశంగా ప్రకటించుకునే సందర్భంగా తన ప్రైవేటు సైన్యం రజాకార్లతో ప్రజలను పీడిస్తుంటే సర్దార్ పటేల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సంస్థానంలో పోలీస్ చర్య ప్రారంభించి 17 సెప్టెంబర్ రోజున తెలంగాణా ను నిజాం నుండి విమోచన చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్, సౌడ రమేష్, ఓబిసి జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, యువమోర్చా జిల్లా అధ్యక్షులు మహిపాల్, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు రాంకోటీ పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్ గోధుమల అశోక్ చంద్రయ్య పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే ఆర్టీసీ సేవలు ప్రతి గ్రామానికి బస్సులు ఏర్పాటు చేస్తాం

**జనగామ డిపో మేనేజర్ జ్యోత్స**


**జనగామ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** మారుమూల గ్రామాల సైతం ఆర్టీసీ



బస్సులను ఏర్పాటు చేసి ప్రజల వద్దకు ఆర్టీసీ సేవలను ఏర్పాటు చేస్తామని జనగామ డిపో మేనేజర్ జ్యో త్స తెలిపారు. మంగళవారం రఘునాథ్ పల్లి మండలం మేకల గట్టు గ్రామంలో నూతనంగా మచ్చుపాడు నుండి సికింద్రాబాద్ ద్వారా జగదీర్ గుట్ట బస్సును ఏర్పాటు చేశారు. జనగామ జిల్లా ప్రజలు ఎక్కువ శాతం జరిగుట్టలో జీవిస్తున్నందున వారి అవసరాల నిమిత్తం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామస్తుల కోరికల మేరకు ప్రతి గ్రామానికి జనగామ డిపో నుండి బస్సులో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి బానొత్ భిక్షపతి నాయక్, గడ్డమీది సంధ్య, కిరణ్ కుమార్ గౌడ్, ఆర్టిసి సిబ్బంది కుర్ర సురేందర్ గౌడ్,ఉప సర్పంచ్ సుధాకర్, ముక్క పరుశురాములు, రవి సమ్మయ్య, సుఖేందర్ పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్కు ఘననివాళి

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం బన్సీలాల్ పేట బీజేపీ నాయకులు



పద్మారావునగర్ లోని ఎస్.పీ. కాలేజీ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పటేల్ కృషి వలనే హైదరాబాద్ కు నిజాం పాలకుల నుంచి విముక్తి లభించిందన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ సెగ్మెంట్ పార్టీ కో ఆర్డినేటర్ తడిసిన రాజశేఖర్ రెడ్డి, జిల్లా పార్టీ వైస్ ప్రెసిడెంట్ కె.హరినాథ్ నాయి, ట్రెజరర్ అల్లబోయిన ఆనంద్ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ ఉమేశ్ ఖండేల్వాల్, సీనియర్ నాయకులు ఎక్కాల శ్రీనివాస్, అమర్ నాథ్, కిషన్, పి. శ్రీధర్, డి. శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.

# విఆర్ఏలపై లాఠీచార్జీని ఖండించిన సీపీఎం

**చిల్పూర్ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అరెస్టు చేసిన విఆర్ఏ లను వెంటనే విడుదల చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సాదం రమేష్ డిమాండ్ చేశారు. తేలుపుతు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపటినుండి ఏ కార్యక్రమం చేపట్టిన వారికీ పూర్తి మద్దతుగా పోరాటం చేస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వీఆర్ఏ లు గత 50 రోజుల నుండి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు. గతంలో నిరసన కార్యక్రమం చేపట్టినప్పుడు స్వయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా పే స్కేల్ వరసత్వం క్రింద వారికీ పర్మినెంట్. చేస్తానాని తదితర హామీలు ఇచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్నా మా సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎమ్మార్వో ఆఫిసుల ముందు రిలే నిరాహారదీక్షలు చేపట్టుతు జిల్లా అధికారులకు. జిల్లా లోని ఎమ్మెల్యే లకు మంత్రులకు ఎన్ని వినతిపత్రలు ఇచ్చిన ఫలితం లేక ఈరోజున ఛలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు దానికి ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిస్కారం చేయకుండ రెండురోజుల నుండి ఎక్కడ దొరికిన వారిని అక్కడ అరెస్టులు చేసీ పోలీస్ స్టేషన్ లో బందించారు. కొంతమంది అసెంబ్లీ ముట్టడికి వెళ్ళితే కనీసం కనికరం లేకుండ వారిని నడి రోడ్ల మీద ఊరికించి కొట్టడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.





క్షేత్ర పరిశీలన లో భాగంగా హుజురాబాద్ పట్టణంలోని చేనేత పరిశ్రమ లో పర్యటించి చేనేత వస్త్రాల తయారీని ప్రత్యక్షంగా పరిశీలించిన పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం.

# నిత్యావసర వస్తువుల పంపిణీ చేసిన ధర్మపురి లయన్స్ క్లబ్

**ధర్మపురి సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లాలోని ధర్మపురి పట్టణ కేంద్రంలోగల స్థానిక ఎల్ఐసీ ఆఫీస్ కార్యాలయ ముందు గల ఆవరణలో



లయన్స్ క్లబ్ ధర్మపురి వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఫండ్ ద్వారా ఇటీవల కాలంలో కురిసిన అకాల వర్షంతో పాటు గోదావరి నది వరదల కారణంగా నష్టపోయిన నిరుపేద కుటుంబ సభ్యులకు లయన్స్ క్లబ్ జిల్లా స్థాయి వారి సహాయ సహకారంతో మంగళవారం రోజు ఉదయం పది గంటలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ ఇందారపు రామకృష్ణ ఇట్టి నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రెటరీ పైడి మారుతి, కోశాధికారి సిర్ప రాజయ్య, డీసీ జక్కు రవీందర్, డీసీ సంగి ఆనంద్, సభ్యులు డాక్టర్ శ్రీనివాస్, ఇందారపు రామన్న, సంగనభట్ల దినేష్, జక్కు దేవేందర్, రంగ శంకరయ్య, రంగ హరినాథ్, గుణిశెట్టి రవీందర్, ఇనుగంటి వెంకటేశ్వర్ రావు, ఇనుగంటి వినోద్ రావు,ఇందారాపు రామ్ కిషన్, కశోజుల రాజేశ్వర్, గందే శ్రీనివాస్ లతో పాటు, వరద బాధిత ప్రాంతాల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో ముందస్తు “హిందీ దీవాస్” వేడుకలు

**జగిత్యాల సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలోనీ జ్యోతి హై స్కూల్ ఐఐటీ అకాడమీ లో ముందస్తు “హిందీ దివాస్” నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ “భారత దేశం ఎన్నో సంస్కృతులు, ఆచారాలు, విభిన్న సంప్రదాయాలు కలగలిసిన దేశం. భారతదేశంలో ఎన్నో భాషలు, భాష యాస లతో కూడిన భిన్నత్వం లో ఏకత్వం కలిగిన గొప్ప



సంస్కృతి మనది.హిందీ దివస్ ఏటా 14 సెప్టెంబర్‌న దేశం ఘనంగా జరుపుకుంటుంది. ఈ రోజునే దేవనగిరి లిపి నుంచి తీసుకుని భారత అధికారిక భాషగా హిందీని గుర్తించడం జరిగింది. భారత అధికారిక భాషగా హిందీని గుర్తించడంలో ఎనలేని కృషి చేసిన బియోహార్ రాజేంద్ర సింహ పుట్టిన రోజు కూడా సెప్టెంబర్ 14న కావడం విశేషం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 343 ప్రకారం దేశంలోని గుర్తించబడ్డ 22 భాషల్లో హిందీని అధికారిక భాషగా గుర్తించడం జరిగింది. హిందీ భాషను ఈ రోజున గౌరవించుకోవడం జరుగుతుంది అని విద్యార్థులకి హిందీ భాష యొక్క గొప్పతనాన్ని మరియు దాని యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు హిందీ పండిట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ సమైఖ్యతా వజ్రోత్సవాల సమీక్ష సమావేశం

## పాల్గొన్న ఇంఛార్జి ఆర్డిఓ జి.వి. శ్యాం ప్రసాద్ లాల్

**హుజూరాబాద్ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల ప్రకారం నిర్వహించే జాతీయ సమైఖ్యతా వజ్రోత్స వాలను హుజురాబాద్ లో ఈనెల16 నుండి 18 వరకు విజయవం తంగా నిర్వహించుటకు గాను మంగళవారం రోజున జిల్లా అదనపు కలెక్టర్, కరీంనగర్ మరియు ఇంచార్జి హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి జివి శ్యాం ప్రసాద్ లాల్ హుజురాబాద్ పురపాలక సంఘ సమావేశమందిరము నందు హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్, శ్రీమతి గందె రాధిక, హుజురాబాద్ నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలలు/ కళాశాలల ప్రధానోపా ధ్యాయులు, ప్రిన్సిపాల్స్ మరియు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యముతో సమావేశము ఏర్పాటు చేసి, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా తేదీ 16-09-2022 రోజున స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానము నుండి స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానము వరకు నిర్వహించే ర్యాలీ కార్యక్రమము నందు పాఠశాలలు మరియు కళాశాలల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపినారు. ఇట్టి కార్యక్రమము నందు హుజురాబాద్ నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలలు/ కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్



మరియు ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యము, మునిసిపల్ కమిషనర్ చీమ వెంకన్న, హుజురాబాద్ తహశీల్దారు కోమల్ రెడ్డి మరియు హుజురాబాద్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

# పత్తి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**రుద్రంగి సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, పొలస శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ రుద్రంగి వారితో కలిసి మానాల క్లస్టర్ పరిధిలోని రైతుల ప్రత్తి క్షేత్రాలను సందర్శించారు. ప్రస్తుతం ప్రత్తి శాఖీయ దశ నుండి పూత దశలో ఉంది. గత రెండు రోజులుగా కురిసిన అధిక వర్షాల వలన ప్రత్తి పంటలో పార విల్ట్ (వడలు తెగులు) గమనించడం అయినది. దీని నివారణకు పై పాటుగా లీటర్ నీటికి 10 గ్రాముల యూరియా లేదా 10 గ్రాముల 19:19:19 లేదా 13:0:45 లాంటి స్థూల పోషకాలను మరియు 5 గ్రాముల సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని వారం-పది రోజుల వ్యవధిలో కనీసం రెండుసార్లు పిచికారీ చేయాలి. అలాగే కాపర్ ఆక్సి క్లోరైడ్ మందుని 3 గ్రాములు ఒక లీటర్ నీటికి కలుపుకుని మొక్కల మొదళ్ళు తడిచే విధంగా పిచికారి చేసుకోవాలి. ప్రస్తుత పరిస్థితులలో గులాబీ రంగు పురుగు ఉధృత్తని గమనించ దానికి ఏకరానికి 4 లింగాకర్షక బుట్టలను ప్రతి ఒక్క రైతు సామూహికంగా అమరుచకొవాలి.ఆదేవిదంగా గుడ్డి పువ్వులను ఎప్పటికప్పుడు ఏరి నాశనం చేయాలి. ముందస్తు నివారణకు వేపనూనె (1500 పి. పి. యమ్) ఏ 5 మి.లీ. (లేదా) ప్రోఫెనొపాస్ ఏ 2 మి.లీ. (లేదా) థయోడికార్బ్ ఏ 1.5 గ్రాములు (లేదా) క్లోరిపైరి పాస్ ఏ 2.5 మి.లీ. క్వీనాల్ పాస్ ఏ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. మందులను ఉదయం పూట గాని, సాయంత్ర%శీ% పూట గాని పిచికారి చేసుకోవాలి. ఈ క్షేత్ర సందర్శనలో జిల్లా ఏరువాక కేంద్రం, కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి, శాస్త్రవేత్త డా. రాజేంద్రప్రసాద్ మరియు



పొలస శాస్త్రవేత్తలు డా. ఎస్. ఓంప్రకాష్, డా. ఎన్. బలరాం, డా. కృష్ణ చైతన్య, డా. మధుకర్, డా. సాద్వి మరియు మండల వ్యవసాయ విస్తరణ అధికారులు విజయ్, జ్యోతి మరియు రైతులు తూమ్ గంగాధర్, జెరుపుల రవి, గుగులోతు రవి, భానోతు దూప మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

# జనగామలో మంద కృష్ణమాదిగ ఫ్లెక్సీకి పాలాభిషేకం

**జనగామ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** ఎస్సై కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా ఓసీలకు కట్ ఆఫ్ మార్క్స్ తగ్గించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అభ్యర్థులకు అదే స్థాయిలో తగ్గించకుండా చేసిన అన్యాయాన్ని నిరసిస్తూ కట్ ఆఫ్ మార్క్స్ తగ్గిస్తూ అభ్యర్థులకు న్యాయం చేయాలని, పలు తప్పిదాలను సవరించాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం చేయడం వల్లనే నేడు అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ కట్ ఆఫ్ మార్క్స్ తగ్గిస్తూ ప్రకటన చేశారని ఎంఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ, ఎం.ఎస్.పి జనగామ జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్యలు అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.పి, ఎం.ఎస్.ఎఫ్, విహెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో పరీక్ష రాసిన ఎస్.సి, ఎస్.టి, బి.సి అభ్యర్థులతో అంబేద్కర్ వద్ద ఉద్యమాల పెద్దన్న మందకృష్ణ మాదిగ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ అధ్యక్షత వహించగా వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ సమాజంలో ఏ సమస్య వచ్చినా అందరి పక్షాన నిలబడి కొట్లాడే గొంతుక మందకృష్ణ మాదిగ అని అన్నారు. ప్రాథమిక దశలోనే ఎస్సి,ఎస్టీ,బిసి అభ్యర్థులకు ఉద్యోగాలు రాకుండా అడ్డుకునే కుట్ర చేశారని దీన్ని పసిగట్టి కుట్రలను చేదిస్తూ ఉద్యమించడం వల్లనే మేలు జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటకు కట్టుబడాలని సబ్ నోటిఫికేషన్ విడుదల చేసి నోటిఫికేషన్ లలో ఉన్న లోపాలను సరిదిద్ది న్యాయం చేయాలని అన్నారు. అసెంబ్లీలో సమస్య ప్రస్తావించిన సిఎల్పీ నేత భట్టి విక్రమార్కకు, అండగా నిలిచిన ప్రజా ప్రతినిధులకు, పోరాటంలో భాగమైన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.ఆర్.పి.ఎస్. జనగామ జిల్లా కో కన్వీనర్ ఇనుముల అనిల్



మాదిగ, ఎంఎస్పి జనగామ జిల్లా సీనియర్ నాయకులు ఎడవెల్లి సోమశేఖర్, కన్నారపు పరుశరాములు, ఎం.ఎస్.పి. జనగామ నియోజకవర్గ ఇంచార్జి చుంచు రాజు మాదిగ, పట్టణ ఇంచార్జి గువ్వల రవి, గద్దల కిషోర్ మాదిగ, ఘనపూర్ ఇంచార్జి సందేన రవీందర్ మాదిగ, వీహెచ్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్రు నగేష్ ,వెంగలి నగేష్ ,గద్దం సోమరాజ్, నాయకులు కంతి చరణ్ కుమార్, కొంపల్లి అంబేద్కర్, అంతగాళ్ళ మధు, మండల కన్వీనర్ పాలమాకుల శ్రావణ్, ఎస్.ఐ కానిస్టేబుల్ అభ్యర్థులు దామెరా రమేష్, భూక్య సురేష్ నాయక్, గణేష్, ప్రవీణ్, ఎల్లస్వామి, నరేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగ సాయుధ స్ఫూర్తితో ఉద్యమించాలి

**జనగామ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** తెలంగాణ రైతన్న సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితో కార్యకర్తల ఉద్యమించాలని సిపిఎం జనగామ జిల్లా కమిటీ సభ్యులు విజేందర్,జనగామ పట్టణ కార్యదర్శి బొట్ల ప్రకాశ్ కోరారు. మంగళవారం రోజున తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ప్రచార జీబు జాత జనగామ పట్టణం చేరుకున్న సందర్భంగా పట్టణంలోని వార్డ్ వార్డు తిరిగి ప్రచార జాతను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూస్వాములు దేశ్ ముఖ్ ల అరాచకాలకు తెలంగాణ ప్రజలు విసిగి వేజారిపోయారని అన్నారు. భూమి భుక్తి వెట్టిచాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టులు పోరాడాలని ఆ పోరాట ఫలితంగా గ్రామ స్వరాజ్యాలు ఏర్పడ్డాయని వారన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలోనే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందన్నారు. సెప్టెంబర్ 10 నుండి 17 వరకు జరుగుతున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా ముగింపు బహిరంగ సభ జనగామలోని స్థానిక ప్రెసిడెంట్ గ్రౌండ్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పోతులూరి ఉపేందర్, ఎండీ అసరుద్దీన్, భూక్య చందు నాయక్, పట్టణ కమిటీ సభ్యులు పల్లెల లలిత పందిళ్ళ కళ్యాణి కళ్యాణం లింగం తెలంగాణ వెంకట మల్లయ్య భాష పాక



విష్ణు గంగరబోయిన మల్లేష్ రాజ్ మారడు వినోద్, నాయకులు బొట్టు శివ, తెలంగాణ ప్రసాద్, సూరి, మున్నీరు అనిల్ కళ్యాణ్ పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు ఆసరాగా నిలిచిన పార మిలటరీ సైనికులు

**జనగామ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** తాటికొండ గ్రామంలో రోడ్డ బాబు అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు అకాల మరణం చెందారు. వారి భార్య అనారోగ్యంతో రెండు నెలల క్రితం చనిపోయారు. వారికి ఇద్దరు పిల్లలు పాప (15) బాబు (6) ఈ విషయాన్ని తెలుసుకొని పిఎంఇఎస్ స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షులు శ్రావణ్, జిల్లా అధ్యక్షులు సంపత్ కు తెలుపగా వేల్పుల కిరణ్ ఒగ్గులా కళ్యాణి బాధ్యత తీస్కొని సొసైటీ గ్రూపులో తెలుపడంతో సైనికులు సమయానికి సహకరించారు. 15 వేలు నగదు 50 కిలోల బియ్యం అందిచ్చారు. కిరణ్ మాట్లాడుతూ....ప్రభుత్వం కూడా ఈ చిన్నారులను గుర్తించి పూర్తి బాధ్యత తీస్కొని భవిష్యత్తు కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోర్ట్ వార్డ్ మెంబర్ మారపాక నాగరాజు, చాద



రాజు కుమార్, మారపాక మనోహర్, అశోక్, అజం ఉబ్బాని రాజు, మగ్గం కృష్ణం రాజు, పట్ల రజిన్ పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని బాలాజీనగర్

**జనగామ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలో అభివృద్ధికి నోచుకోని ఏకైక కాలనీ సెయింట్ మరియ స్కూల్ వెనుక వైపున ఉన్న



బాలాజీ నగర్ అని బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్ కాలనీవాసులు అడిగి తెలుసుకున్నారు. కాలనీ లో వర్షాలు ఎప్పుడు వచ్చినప్పటికీ ముప్పుకు గురి అవుతూనే ఉందని, ఈ కాలనీలో ఒక్క సీసీ రోడ్డు వేయలేదని, రోడ్డు మొత్తం గుంతలమయం, డ్రైనేజీ కాలువ నిర్మాణం లేక అస్తవ్యస్తంగా రోడ్డుమీదికే నీళ్లు రావడం జరుగుతుందని అన్నారు. తక్షణమే సిసి రోడ్డు వేసి డ్రైనేజీ నిర్మించాలని కాలనీవాసులు మొరపెట్టుకుంటున్నారు. నాగభూషణం, దర్గయ్య, లక్ష్మీ రాంప్రసాద్, రమేష్, శేఖర్, కొండయ్య, సాగర్, కృష్ణ కోరారు.

# విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** మండల పరిధిలోని






వర్షకొండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ బాల శ్వస్త్య కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మౌనిక ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న 140 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. విద్యార్థుల ఎత్తు, బరువు, రక్త హీనత మరియు సాధారణ పరీక్షలు నిర్వహించి, అనారోగ్య సమస్యలు వున్నవారికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫార్మా సిస్టు మాధవి, ఏఎన్ఎం సోనీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ ప్రసాద్ లు పాల్గొన్నారు.

# నిజాంకు పట్టిన గతే కేసీఆర్‌కు పడుతుంది

**నర్మెట్ట సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో 13వ తేదీ నుండి 17 తేదీల్లో జరిగే తెలంగాణ విమోచన ఉత్సవాల్లో భాగంగా సెంట్రల్ బలగాల ద్వారా ఆపరేషన్ పోలోతో తెలంగాణా విముక్తి కోసం




పోలీసు చర్య ప్రారంభించిన గొప్ప చరిత్ర కలిగిన రోజు కావున హెూం శాఖ మంత్రి ఉప ప్రధాని ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారినీ స్మరించుకుంటూ చిత్ర పటానికి పువ్వుల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ నిరంకుశ నియంతృత్ వ పాలకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కు నిజాం రాజు పట్టిన గతే కెసిఆర్ కు పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మ్యాక అశోక్, కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి బైరగోని ఆంజనేయులు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు పిన్నిటి శ్రీనివాస్ రెడ్డి, తోకల శేఖర్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోలు రాజు, భూత్ అధ్యక్షులు రాజబోయిన జహంగీర్, మాలోత్ నాగేష్, సీనియర్ నాయకులు శంకరయ్య, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేకలమండిలో వ్యాక్సిన్ క్యాంప్

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** బన్సీలాల్ పేట డివిజన్ మేకల మండిలో ఐడీహెచ్ కాలనీ గాంధీ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో కోవిడ్ వ్యాక్సిన్ ప్రత్యేక క్యాంపును ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా 40 మందికి పైగా స్థానికులకు కోవిషీల్డ్ వ్యాక్సిన్ ఇచ్చినట్లు



ఏ.ఎన్.ఎమ్ ఏ.రాఘవమ్మ తెలిపారు. ఇందులో ఎక్కువ మందికి బూస్టర్ డోస్ ఇచ్చినట్లు వివరించారు. కరోనా వైరస్ ఇంకా పూర్తిగా తొలగిపోనందున ప్రజలు తప్పనిసరిగా బూస్టర్ డోస్ కూడ తీసుకోవాలని ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డా.ప్రశాంతి కోరారు. వ్యాక్సినేషన్ ప్రత్యేక క్యాంపులో ఆసుపత్రి పీ.హెచ్.ఎన్ సత్తమ్మ, ఆశా కార్యకర్తలు నందిని, డి. వరలక్ష్మీ, టి. వరలక్ష్మీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు శిక్షణ కార్యక్రమం

**గొల్లపల్లి సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలోని



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అంగన్వాడీ టీచర్స్ కి (ఎన్డిడి ) నేషనల్ డి వార్మింగ్ డే సందర్భంగా టీచర్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగింది. అలాగే పోషణ మాసం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతిజ్ఞ చేయడము జరిగింది. ఈ ప్రతిజ్ఞ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్, మండల వైద్యాధికారి లవకుమార్ ,ప్రోగ్రామ్ ఆఫీసర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత మరియు అంగన్వాడీ టీచర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పీటీసీ సతీమణిని పరామర్శించిన టి.ఆర్.ఎస్. నాయకులు

**చిగురుమామిడి సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** చిగురుమామిడి జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ సతీమణి కావ్య అనారోగ్యముతో



భాదపడుతూ హైద్రాబాద్ లోని బసవతారకం హాస్పిటల్లో చికిత్స పొందుతుతున్నారు. చిగురుమామిడి మండల టీఆరెస్ నాయకులు హాస్పిటల్ సందర్శించి ఆమెని పరామర్శించారు. త్వరలోనే ఆరోగ్యం కుదుట పడుతుందని ఆశిస్తూ, జడ్పీటీసీ నీ ఆయన సతీమణిని మనో ధైర్యంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమములో టిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు పన్యాల శ్యాముసుందర్ రెడ్డి, సింగిల్ విండో ఛైర్మెన్ జంగ రమణారెడ్డి, కరీంనగర్ జిల్లా రైతు బంధు సమితి సభ్యులు సాంబారి కొమురయ్య, తెరాస మాజీ మండల పార్టీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి, గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## వివిరావుపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు రాష్ట్ర స్థాయి ఉత్తమ స్వచ్ఛ విద్యాలయ పురస్కారం

**మల్లాపూర్ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండలం వెంకట్రావుపేట గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ



సర్పంచ్ జోగుల మమత-రాజేష్ ఆధ్వర్యంలో 2021-22 సంవత్సరానికి గాను జడ్పీహెచ్ఎస్ వివిరావుపేట పాఠశాల రాష్ట్ర స్థాయి ఉత్తమ స్వచ్ఛ విద్యాలయ పురస్కారాన్ని తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా పాఠశాల హెడ్మాస్టర్ బాలకృష్ణ తీసుకున్న నేపథ్యంలో మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించడం జరిగింది. సర్పంచ్ జోగుల మమత మాట్లాడుతూ.... జడ్.పి.హెచ్.ఎస్. పాఠశాలకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు రెండవ సారి రావడం గర్వకారణం అని చెప్పారు. అలాగే దీనికి సహకరించిన గ్రామ ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మరియు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తోట సుజాత-శ్రీనివాస్, ఉపసర్పంచ్ కొడిమ్యాల రవి, కార్యదర్శి అందె నరేష్, వార్డు మెంబర్లు .హైమత్, వేముల లావణ్య-శ్రీనివాస్ నాయకులు జోగుల రాజేష్, తోట శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, బోగె శ్రీనివాస్, ముత్కల నడిపి వెంకటి, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్.ఐ. స్రవంతి రెడ్డి చేసిన వాక్యలను ఖండించిన కొడిమ్యాల అంబేద్కర్ సంఘం నాయకులు

**కొడిమ్యాల సెప్టెంబర్ 13 (ప్రజా మంటలు):** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మాదిగ కాలనీలో యువత ని... సి మాదిగ నా కొడుకులారా! తమాషా చేస్తున్నారా? అని కులం పేరుతో దుషించిన ఎస్ఐ స్రవంతి రెడ్డి ని ఉద్యోగం నుండి రిమూవ్ చేయాలని ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. చివరికి ఎస్.ఐ. కూడా లెక్క లేకుండా పోయింది. మాదిగ సమాజం అంటే ఇంత చిన్న చూపా అని ఎస్.ఐ. స్రవంతి రెడ్డిని కండిచడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అంబెద్కర్ సంఘం అధ్యక్షుడు గుండు రాజ్



కుమార్ , ప్రధాన కార్యదర్శి రమంచ లక్ష్మణ్, మాజీ అధ్యక్షులు ఎలాగుర్తి రవీందర్ , జిల్లా ప్రజాసంఘాల కోశాధికారి కొలపురం రమేష్, జిల్లా నాయకులు చిర్ర సుధాకర్, రాష్ట్ర నాయకులు కూత్తూరి స్వామి, గౌ. అధ్యక్షుడు తాండ్రల పొచ్చయ్య , సంయుక్త కార్యదర్శి పడిగెల దేవయ్య అంబెద్కర్ సంఘాల సీనియర్ నాయకులు పర్లపెల్లి ప్రభుదాస్, పర్లపెల్లి జలందర్ , యూత్ నాయకులు గుండు రమేష్, పర్లపెల్లి భాస్కర్ , కొలపురం శంకర్, సుంకె సంతోష్ , వెంకట స్వామి, పర్లపెల్లి శ్రవణ్ మరియు తదితరులు అంబెద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## 15న గాడ్ ఫాదర్ ఫస్ట్ సింగిల్ విడుదల

ఆచార్య' వంటి భారీ ఫేయిల్యూర్ తర్వాత 'గాడ్‌ఫాదర్'తో చిరు ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఇప్పటికే చిత్రం నుండి విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్ నుండి ఇటీవలే విడుదలైన టీజర్ వరకు ప్రతీది సినిమాపై అంతకంతకు అంచనాలను పెంచుతూనే ఉన్నాయి. మోహన్‌రాజా దర్శకత్వం వహించిన ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకొని పోస్ట్ ప్రొడక్షన్ పనులతో బిజీగా ఉంది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం అక్టోబర్ 5న దసరా కానుకగా విడుదల కానుంది. ఈ క్రమంలో మేకర్స్ వరుసగా అప్‌డేట్‌లను ప్రకటిస్తూ సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన మరో బిగ్ అప్‌డేట్‌ను ప్రకటించారు. చిరు ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'గాడ్‌ఫాదర్' ఫస్ట్ సింగిల్ డేట్ వచ్చేసింది. గాడ్‌ఫాదర్ ఫస్ట్ సింగిల్‌ను సెప్టెంబర్ 15 సాయంత్రం 4.05 నిమిషాలకు విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. అంతేకాకుండా ప్రోమోను మంగళవారం సాయంత్రం విడుదల చేయనున్నట్లు తెలిపారు. చిరంజీవి, సల్మాన్‌ఖాన్ ఒకే ఫ్రేమ్‌లో ఉన్న పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. ఈ వార్తతో మెగా అభిమానులు సంబురాలు చేసుకుంటున్నారు. ఈ చిత్రం మలయాళంలో సూపర్ హిట్టయిన లూసీఫర్‌కు రీమేక్‌గా తెరకెక్కింది. కొణిదెల ప్రొడక్షన్స్, సూపర్ గుడ్ ఫిలింస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. సల్మాన్‌ఖాన్ ముఖ్య పాత్రలో నటిస్తుండగా సత్యదేవ్, నయనతార కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఎస్ఎస్ థమన్ సంగీతాన్ని అందిస్తున్నాడు.

## సూపర్ గుడ్ ఫిలిం సంస్థలో హీరోగా విజయ్



దక్షిణాది అగ్ర నిర్మాణ సంస్థలలో 'సూపర్ గుడ్ ఫిలింస్' ఒకటి. తమిళం, తెలుగు, మలయాళంలో సినిమాలను నిర్మించి ప్రతి ఇండస్ట్రీలోఓ సక్సెస్‌ను సాధించింది. ఈ సంస్థకు ఆర్.బి చౌదరి నిర్వాహకుడుగా పనిచేస్తున్నాడు. ప్రస్తుతం ఈ సంస్థలో చిరు 'గాడ్‌ఫాదర్' చిత్రాన్ని చేస్తున్నాడు. ఈ చిత్రంతో పాటు ఈ సంస్థలో తెరకెక్కిన మరో రెండు చిత్రాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. ఇదిలా ఉంటే ఈ సంస్థ 100వ చిత్రంలో హీరోగా కోలీవుడ్ స్టార్ విజయ్ నటిస్తున్నాడని సమాచారం. ఈ విషయాన్ని స్వయంగా ఆర్.బి చౌదరి తనయుడు, నటుడు జీవా మీడియా సమావేశంలో తెలిపాడు. 'తన తండ్రిని కొన్ని రోజుల క్రితం విజయ్ కలిసి, తమ నిర్మాణ సంస్థకు ప్రత్యేకంగా నిలవనున్న 100వ సినిమాలో హీరోగా నటించేందుకు సుముఖత వ్యక్తం చేశాడని' జీవా తెలిపాడు. గతంలో వీళ్ళ కాంబోలో 'స్నేహితుడు' సినిమా తెరకెక్కింది. అయితే ఈ సినిమాకు దర్శకుడు ఎవరా? అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. విజయ్ ప్రస్తుతం లోకేష్ కనగరాజు దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు. ప్రీ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటున్న ఈ చిత్రం త్వరలోనే సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నాడు. విజయ్‌కు జోడీగా త్రిష హీరోయిన్‌గా నటిస్తుంది.

## పుష్ప 2లో కీలకంగా అనసూయ పాత్ర

ఈ మధ్య అనసూయ లీడ్‌గా నటించిన 'దర్జా' సినిమా అంతగా ఆడలేదు. అయితేనేమి, అనసూయకి రానున్న రోజుల్లో మంచి సినిమాలు రానున్నాయి. ఆమె నటిస్తున్న 'పుష్ప 2' లో అనసూయ పాత్ర చాలా కీలకంగా ఉండేటట్లు దర్శకుడు ప్లాన్ చేశారట. పార్ట్ 1



కన్నా, పార్ట్ 2లో అనసూయ ఇంకా అదరగొడుతుందనీ, దాక్షాయణి పాత్ర ఆమెకు కెరీర్ బెస్ట్ అవుతుందని చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్నారు. అలాగే అనసూయ ముఖ్య పాత్రలో నూతన దర్శకుడు శివ ప్రసాద్ దర్శకత్వంలో 'విమానం' అనే చిత్రం తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో కూడా అనసూయ ముఖ్య పోషిస్తున్నారనీ, బెస్ట్ చిత్రం అవుతుందని చెబుతున్నారు. ఇందులో అనసూయతోపాటు సముద్రఖని, ధనరాజ్ ఉంటారని సమాచారం. ఈ కథ నాలుగు పాత్రల చుట్టూ తిరుగుతుందని అందులో అనసూయ ఒకటని సమాచారం. ఇవన్నీ కాకుండా కృష్ణవంశీ దర్శకత్వంలో వస్తున్న 'రంగ మార్తాండ' సినిమా కూడా ఉంది. ఈ చిత్రం షూటింగ్ పూర్తై, విడుదలకు సిద్ధంగా ఉంది. ఏ ఆర్టిస్ట్ అయినా కృష్ణవంశీ దర్శకత్వంలో ఇకసారైనా నటించాలనుకుంటారు. కృష్ణవంశీ సినిమాలో ఆర్టిస్ల పాత్రలు ప్రత్యేకంగా ఉంటాయి. ఆయన చూపించే తీరు అలా ఉంటుంది. సినిమా ఫలితం లేకుండా ఆధారపడకుండా ఆయన సినిమాలో ఒక్కసారి నటిస్తే చాలనుకుంటారు. అలాంటిది అనసూయకి ఆ ఛాన్స్ వచ్చింది. ఇందులో కూడా అనసూయ నటన పీక్స్‌లో ఉంటుంది అని కూడా తెలిసింది. అనసూయకి మంచి పేరు తెచ్చే చిత్రాలని మున్ముందు రానున్నాయి. ఈ చిత్రాలతో ఆమె కెరీర్ టర్న్ అవుతుందని చెబుతున్నారు. మరో పక్క బుల్లితెరపై కూడా అనసూయ బిజీగా ఉన్నారు.


23న ప్రేక్షకుల ముందుకు

## అల్లూరి సినిమా





వాస్తవికతను ప్రతిబింబించే కథాంశాల్ని ఎంచుకుంటూ తెలుగు సినీరంగంలో హీరోగా వైవిధ్యతను చాటుకుంటున్నాడు శ్రీవిష్ణు. జయాపజయాలతో సంబంధంలేకుండా కంటెంట్ ఉన్న కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులలో ప్రత్యేక గుర్తింపు ఏర్పరుచుకున్నాడు. ఫలితం ఎలా ఉన్నా ప్రేక్షకులకు కొత్త కథలను పరిచయం చేయడంలో శ్రీ విష్ణు ఎప్పుడు ముందు వరుసలో ఉంటాడు. ఇటీవలే ఈయన నటించిన 'భళా తందనాన' ప్రేక్షకులను తీవ్రంగా నిరాశపరిచింది. ప్రస్తుతం శ్రీవిష్ణు 'అల్లూరి' అనే యాక్షన్ సినిమాలో నటిస్తున్నాడు. ప్రదీప్ వర్మ దర్శకత్వం వహించాడు. యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 23న విడుదల కానుంది. ఈ క్రమంలో మేకర్స్ వరుస ప్రమోషన్‌లతో బిజీగా గుడుపుతున్నారు. ప్రమోషన్‌లో భాగంగా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. ఈ క్రమంలో ఈవెంట్‌కు గెస్ట్‌గా అల్లు అర్జున్‌ను పిలిచిరాట. దీనిపై త్వరలోనే మేకర్స్ నుండి అధికారిక ప్రకటన రానుంది. అల్లు అర్జున్ గెస్ట్‌గా వస్తే సినిమాకు విపరీతమైన బజ్ పెరుగుతుందని మేకర్స్ అభిప్రాయపడుతున్నారు. ఈ చిత్రంలో శ్రీ విష్ణు పోలీస్ అధికారిగా కనిపించనున్నాడు. లక్కీ మీడియా బ్యానర్‌పై బెక్కం వేణుగోపాల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాడు. శ్రీ విష్ణు ఎప్పటిలాగానే ఈ సారి కూడా విభిన్న కథతో ప్రేక్షకులను ఎంట్టంల్గ÷న్ చేయడానికి సిద్ధమయ్యాడు. కాగా ఈసారి కమర్షియల్ హంగులను కూడా జోడించాడు.

## మెగాస్టార్ సినిమాలో వెంకీ !



స్టార్ హీరో అయ్యుండి కూడా తరచుగా ఇతర హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకుంటూ ఉంటారు వెంకటేష్. మల్టీస్టారర్స్ చేయడానికి ఎప్పుడూ ముందుండే ఆయన.. ఇప్పటికే సల్మాన్ ఖాన్ మూవీ 'కభీ భాయ్ కభీ జాన్' చిత్రంలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పుడు మెగాస్టార్ సినిమాలోనూ యాక్ట్ చేయడానికి ఎస్ చెప్పారంటూ వార్తలు వస్తున్నాయి. చిరంజీవి హీరోగా బాబి డైరెక్షన్‌లో 'వాల్తేరు వీరయ్య' చిత్రం తెరకెక్కుతోంది. శ్రుతీ హాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. రవితేజ ఒక ఇంపార్టెంట్ రోల్ చేస్తున్నాడు. మరో పాత్రలో వెంకటేష్ కూడా నటిస్తున్నారంటూ ప్రచారం జరుగుతోంది. అయితే ఇది కేవలం గెస్ట్ రోల్ అని, క్లైమాక్స్‌లో మాత్రమే వెంకీ కనిపిస్తారని అంటున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి మొదట్లో సాధారణ



వ్యక్తిగా కనిపిస్తారని, తర్వాత ఆయనో పోలీస్ అని రివీల్ అవుతుందని ఆమధ్య వార్తలొచ్చాయి. అది నిజం కాదని, ఆయన దొంగగాను.. రవితేజ పోలీసుగాను నటిస్తున్నారని ఇప్పుడు మరో వార్త వినిపిస్తోంది. వీటిలో ఎంత నిజముందో, వెంకీ నిజంగా నటిస్తున్నారో లేదో ఎవరైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి.

## బడుగు బలహీన వర్గాల నాయకుడిని అసెంబ్లీలో ఉండకుండా చేయడం కెసిఆర్ అహంకారానికి నిదర్శనం

**జనగామ సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం రావాలని కోరుకున్న అంబేద్కర్ మీద చర్చ జరిగేటప్పుడు



ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ని అసెంబ్లీ నుండి అకారణంగా బయటకి పంపడం టిఆర్ఎస్ ప్రభుత్వం అహంకారానికి నిదర్శనమని బిజెపి రాష్ట్ర నాయకులు బక్క నాగరాజు యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన జనగామలో ఒక ప్రకటన విడుదల చేసారు. ఒక గుండాలాగా మంత్రి ప్రశాంత్ రెడ్డి, బాల్క సుమన్ ల తీరు చూస్తే బలవంతంగా నువ్వు క్షమాపణ చెప్తావా? లేదా అని బెదిరింపులకు పాల్పడిన తీరును ప్రజలందరూ గమనించారని అన్నారు. ప్రజా నాయకుడు అయిన తెలంగాణ ఉద్యమకారుడు, అందరితో ఆప్యాయంగా ఉండే ఈటెల రాజేందర్ ఎన్నడూ కూడా ఎవరి మీద అనుచిత వ్యాఖ్యలు మాట్లాడని ఆయనను అకారణంగా బయటకు పంపి తెలంగాణ అసెంబ్లీని అగౌరపరిచిన తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు, తెలంగాణ మంత్రులు, తెలంగాణ జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఆర్.ఎం.పి. గొల్లపల్లి మండల అధ్యక్షునిగా లక్ష్మీనారాయణ

**గొల్లపల్లి సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** పద్మశాలి యువజన సంఘం



ఆధ్వర్యంలో ఆర్.ఎం.పి గొల్లపల్లి మండల అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా గూడా లక్ష్మీనారాయణకు పద్మశాలి కుల బాంధవులు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి తిరుపతి, అంకం లింబాద్రి, ఎల్ల రాజు, ధర్మపురి మల్లేశం, చౌటపల్లి రఘు నందం, యువజన సంఘం అధ్యక్షులు అంకం రవి, అంకం రాజు, అనుమల్ల రఘు, గుండేటి సత్యనారాయణ పాల్గొన్నారు.

## కౌన్సిలర్స్‌లతో ట్రాఫిక్ నిబంధనలపై సమావేశం

**జగిత్యాల సెప్టెంబర్ 13 (ప్రజామంటలు):** జగిత్యాల ట్రాఫిక్ ఎస్సై ఎల్



రామ్ పట్టణ కౌన్సిలర్స్ ల తో ట్రాఫిక్ నిబంధనల గూర్చి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తప్పని సరిగా హెల్మెంట్ ధరించాలి, పెండింగ్ లో ఉన్న చల్లనాలు సకాలంలో చెల్లించాలని మరియు ట్రాఫిక్ నియమ నిబంధనల పాటించాలని కోరారు. ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుతూ ఎస్.ఐ. రామ్ కౌన్సిలర్స్ లకు వివరించారు. ఈ సమావేశంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు పం బాల రాము, మల్లికార్జున్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## పొన్నియన్ సెల్వన్ ఆఫర్‌ను తిరస్కరించిన అమలాపాల్

అమలాపాల్ చేసే పాత్రలు ఎంత స్ట్రాంగ్‌గా ఉంటాయో.. ఆమె వ్యక్తిత్వం కూడా అంతే స్ట్రాంగ్. తూటాలు పేల్చినట్టు మాట్లాడుతుంది. మనసులో ఏదీ దాచుకోకుండా ధైర్యంగా ఉన్నది ఉన్నట్టు చెప్పేస్తుంది. అందుకే తన మాటలు సెన్సేషన్ క్రియేట్ చేస్తుంటాయి. రీసెంట్‌గా టాలీవుడ్ గురించి అమల చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. 'నేను తెలుగు పరిశ్రమలో అడుగుపెట్టేటప్పటికి అక్కడ పరిస్థితి వేరుగా



ఉంది. ఇండస్టీ కొన్ని ఫ్యామిలీస్ చేతిలో ఉందని నాకు అర్థమైంది. అక్కడ డామినేషన్ వారిదే. వాళ్ల సినిమాలు చాలా డిఫరెంట్‌గా ఉండేవి. కమర్షియల్ చిత్రాలు మాత్రమే తీసేవారు. ప్రతి సినిమాలో ఇద్దరు హీరోయిన్లు ఉండేవారు. వాళ్లు లవ్ సీన్స్‌కి, సాంగ్స్‌కి మాత్రమే పరిమితం. అందుకే నేను తెలుగు ఇండస్ట్రీకి దగ్గరవలేకపోయాను. తక్కువ సినిమాలు చేశాను' అంటూ ఓ ఇంటర్వ్యూలో చెప్పింది అమల. తమిళంలోనూ చాలా స్ట్రగులయ్యానని, మొదటి రెండు సినిమాలు ఇంతవరకు రిలీజ్ కాలేదని, 'మైనా' తర్వాతే కెరీర్ మలుపు తిరిగిందని చెప్పింది. ఇటీవల 'పొన్నియిన్ సెల్వన్'లో చాన్స్ వస్తే నో అంది అమల. దాని గురించి అడిగితే.. తనకి మణిరత్నం అంటే చాలా ఇష్టమని, కానీ ఆయన ఆఫర్ ఇచ్చినప్పుడు తన మనసు బాలేదని, అందుకే నో అన్నానని చెప్పింది. అలా అని ఆ చాన్స్ వదిలేసుకున్నందుకు తానేమీ బాధపడటం లేదని కూడా అంది. ఆమె మాటల్ని కొందరు తప్పుగా తీసుకుంటుంటే.. అమల మాత్రమే ఏ విషయం గురించైనా ఇంత ఓపెన్‌గా మాట్లాడగలదు అని మిగతా వారంతా మెచ్చుకుంటున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com